# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 18, సెప్టెంబర్ 2024 16 పేజీలు


## స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మలకు కోర్సు

### కరీంనగర్‌లోను స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



కరీంనగర్ ప్రభాతవార్త: రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో విశ్వబ్రాహ్మణులకు కోర్సును ప్రవేశపెడతామని, కరీంనగర్ హెడ్ క్వార్టర్‌లోను స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.

2లో...

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన

# దినోత్సవ వేడుకలు



- ఘనంగా ప్రజాపాలన దినోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నిబంధనలు పాటిస్తూ వేడుకలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రాల్లో మంత్రి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు మాట్లాడుతూ.. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గురించి తెలిపారు.

కరీంనగర్



జగిత్యాల




పెద్దపల్లి



సిరిసిల్ల



వివరాలు లోపలి పేజీల్లో

### ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు

## మెరుగైన వసతుల కల్పన

మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: మాతా శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.



2లో...

## గ్రామం పరిశుభ్రత అందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

16లో...




## స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మలకు కోర్సు

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విశ్వకర్మల శ్రమ లేనిదే విశ్వంలో ఏ పనీ జరగదని అన్నారు. స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మల నైపుణ్యాన్ని పెంపొందించే కోర్సును ప్రవేశపెడతామని తెలిపారు. కులవృత్తులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. కుల వృత్తిదారులకు ఆదాయం కల్పించే మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కరీంనగర్‌లో విశ్వకర్మలు భవనం నిర్మించుకునేందుకు ప్రభుత్వ స్థలం పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని కూడా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్, విశ్వకర్మ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పెయ్, మేయర్ సునీల్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు మెరుగైన వసతుల కల్పన

మొదటి పేజీ తరువాయి...

ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగం, మందుల విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగాలను పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, 3 సీటర్ బెంచ్‌లను వెంటనే అవసరమైన మేర కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించే ల్యాబ్ పరీక్షల ఫలితాలు వేగవంతంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆశా కార్యకర్తలతో ముచ్చటించిన కలెక్టర్ క్షేత్ర స్థాయిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఘనంగా ప్రజాపాలన దినోత్సవం
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్
- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు
- ముగ్గురికి కారుణ్య నియామక పత్రాల అందజేత
- టి ప్రైడ్ ద్వారా లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన సందర్భంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ అమర వీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌లు నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆది శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం దేశంలో ఐక్యమై 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజాపాలనగా వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యతనిస్తూ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఈ మహాలక్ష్మీ పథకం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రంలో 87 కోట్ల 12 లక్షల మంది మహిళలు ప్రయాణాలు చేశారని ఆయన తెలిపారు. నిరుపేదలు సైతం కార్పోరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా అందించే వైద్య చికిత్సల పరిమితిని మొత్తం పది లక్షల వరకు పెంచిందని తెలిపారు. ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలన్న ఉద్దేశ్యంతో మహాలక్ష్మీ పథకంలో 500 రూపాయలకే వంట గ్యాస్‌ను అమలు చేస్తున్నామని ప్రస్తుతం ఈ పథకంలో 42 లక్షల 90 వేల మంది లబ్ది పొందుతున్నారని ఆది శ్రీనివాస్ వివరించారు. ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 95 వేల 146 మంది లబ్దిదారులకు లబ్ది కలుగుతుందని దీనికి ప్రభుత్వం 5 కోట్ల సబ్సిడీని అందించిందన్నారు. నిరుపేదల ఇండ్లల్లో విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నామని 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడిన ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నామని చెప్పారు.



జిల్లాలో ఇప్పటి వరకు ఈ పథకం కింద 5 లక్షల 41 వేల 520 జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందని విద్యుత్ పంపిణీ సంస్థలకు 20 కోట్ల 74 లక్షల 46 వేల 569 రూపాయలను ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నూతన గృహ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ ఆర్థిక సంవత్సరంలో 4 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీలో జిల్లాలో 43 వేల 892 మంది రైతుల లోన్ ఖాతాల్లో 17 వేల 869 కోట్ల 21 లక్షల రూపాయలను జమ చేయడం జరిగిందని ప్రభుత్వ విప్ తెలిపారు. రైతు భరోసా కింద అర్హులైన రైతులందరికి ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందించేందుకు ప్రభుత్వం విధివిధానాలు రూపొందించి త్వరలో రైతు భరోసా పథకం అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. సన్న వడ్ల బోనస్‌ను క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులకు పంటల భీమా పథకం ఈ ఏడాది నుంచి ఫసల్ భీమా యోజనలో చేరాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ పథకం కింద రైతుల తరపున ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. తెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి తెలంగాణ విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అంగన్‌వాడీలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన విద్యా బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్‌లో చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముగ్గురికి కారుణ్య పత్రాలను ఆది శ్రీనివాస్ అందించారు. పరిశ్రమల శాఖ నుంచి టీ ప్రైడ్ కింద ఎస్సీలు 17 మందికి, ఎస్టీలకు 36 మందికి, ఇద్దరు దివ్యాంగులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డిఓ రమేష్, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ మోహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్ష అనుగుణంగా ప్రజాపాలన

- రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధే లక్ష్యం - ఆరు గ్యారెంటీల అమలుకు కృషి
- రైతాంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలుపుతాం
- ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షల అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందని రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అన్ని రంగాలలో ముందడుగులు వేస్తున్నామని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు ప్రభుత్వ విప్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,స్వాతంత్ర్య సమరయోధులకు అధికార అనాధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విప్ జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948 సంవత్సరంలో తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది,ఇంతటి ప్రాముఖ్యత గల సెప్టెంబర్ 17వ తేదిని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.కాబట్టి ఈ రోజును రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు.

**ప్రజాపాలన కార్యక్రమం....** ఆరు గ్యారెంటీలను ఈ రాష్ట్రంలో ఉన్న పేదలు,నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని మాట ఇవ్వడం జరిగింది.ఈ ఆరు గ్యారెంటీలను నిక్కచ్చిగా అమలు చేసి తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాలో 83,960 దరఖాస్తులు స్వీకరించామని అన్నారు.

**మహాలక్ష్మి పథకం....** ద్వారా తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.జిల్లాలో 15 డిసెంబర్ 2023 నుండి సెప్టెంబర్ 12, 2024 వరకు 2 కోట్ల 20 లక్షల 74 వేల 541 మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని దీని ద్వారా మహిళలకు 88 కోట్ల 63 లక్షల 36 వేల రూపాయలు లబ్ధిచేకూరిందని అన్నారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు....** రాష్ట్రంలో నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచి అమలు చేస్తున్నామని కొత్తగా 163 చికిత్సలను ఈ పథకంలో చేర్చిందని ఈ పథకం వల్ల జిల్లాలో 13 వేల 995 మంది పేదలకు ఉచిత చికిత్స అందించామని అన్నారు.

**500కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ....** ఆడబిడ్డల కన్నీళ్లు తుడువాలన్న లక్ష్యంతో ప్రారంభించిందే మహాలక్ష్మి పథకంలోని మరో పథకం రూ.500లకే వంట గ్యాస్ ఇవ్వాలన్న ఆలోచన.ఈ పథకం కింద మన జిల్లాలో 2 లక్షల 89 వేల 725 కుటుంబాలకు లబ్ధిచేకూరిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల 86 లక్షల 46 వేల 875 రూపాయలను సబ్సిడీ అందజేసిందని అన్నారు.

**గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు.....** అల్పాదాయ వర్గాల వారికి విద్యుత్ బిల్లులు భారం తగ్గించి వారి గృహాలలో చీకట్లను పారద్రోలి విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నాం.200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నాం మన జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్షా 93 వేల 686 కుటుంబాలకు ఈ పథకంలో లబ్ధిచేకూరుతోంది.

**ఇందిరమ్మ ఇళ్లు....** పేద,బడుగు బలహీన వర్గాల స్వంత ఇంటి కళ నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో నూతన గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో కనీసం 3 వేల 500 ఇండ్ల చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

**రైతన్నలకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ.....** ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేశామని,జిల్లాలో 58 వేల 852 మంది రైతుల ఖాతాలలో రుణమాఫీ కింద రూ.375 కోట్ల 57 లక్షల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు.

**రైతు భరోసా.....** అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని,గతంలో అమలు జరిగిన రైతుబంధు పథకం కింద ఎకరాకు సంవత్సరానికి 10 వేలు మాత్రమే చెల్లించారని,త్వరలో రైతు భరోసా పథకం అమలు చేయబోతున్నామని అన్నారు.

**సన్నవడ్లకి రూ.500 బోనస్.....** మన రాష్ట్రంలో వరిసాగు చాలా విస్తారంగా జరుగుతోంది.కానీ పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు.రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

**పంటల భీమా పథకం....** రైతులకు పంటల భీమా పథకం వర్తింపజేయడానికి ఫసల్ భీమా యోజన పథకంలో చేరాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు....** తెలంగాణలో విద్య వ్యవస్థను మెరుగు పరచడానికి తెలంగాణ విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అంగన్వాడీలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నామని ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన విద్యాబోధన నైపుణ్య శిక్షణ,ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్‌లో చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు.యూనిఫాంలు,పాఠ్యపుస్తకాలు అందించామని, ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నామని అన్నారు.వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్‌కుమార్,అదనపు కలెక్టర్లు పి.రాంబాబు,గౌతంరెడ్డి,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,స్థానిక ప్రజాప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు,సిబ్బంది ప్రజలు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తికి అంతరాయం కలగకుండా చూడాలి

**- డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పా జి.వెంకటేశ్వర్ రెడ్డి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా చూడాలని సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పా జి.వెంకటేశ్వర్ రెడ్డి అధికారులకు సూచించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను డైరెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్వారీలోనికి దిగి ఆఫ్ లోడింగ్ పనులు నిర్వహిస్తున్న ఆర్‌విఆర్ పనులను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఓబి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాపై అనంతరం సమక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గనులకు కేటాయించిన రోజు వారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, దానికి సంబంధించి అన్ని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.



వారి వెంట ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, సర్వే అధికారి నర్సింగ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు

# యైటింక్లయిన్‌కాలనీలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్ కాలనీలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి తరువాత అంతటా స్వాతంత్ర ఉత్సవాలు ఆనందంగా ప్రజలు జరుపుకుంటే నిజాం సంస్థానం ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారని అన్నారు. భారత ప్రభుత్వం సైనిక చర్యలతో నైజాం సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారత్‌లో విలీనం చేసుకునే వరకు కొనసాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాగంటి శంకర్, డివిజన్ అధ్యక్షుడు మార్క రాజు, దేవనపల్లి చక్రపాణి, కిషన్ నాయక్, తిరుపతి రెడ్డి, వీరారెడ్డి, అనుమ రాములు, సారయ్య, పూజారి రాకేష్, మెరుగు రాజేష్, గడ్డం రాజు, అప్సర్ తదితరులున్నారు.



## ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం విమోచన దినోత్సవం వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తుంగూర్ గ్రామం వద్ద ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం,విమోచన దినోత్సవం వేడుకలు బిజెపి మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు నర్సయ్య మాట్లాడుతూ మోడీ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని అద్భుతమైన నాయకత్వంతో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని అన్నారు.బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జీ నాయకులు గర్షకుర్తి రమేష్ మాట్లాడుతూ విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా అప్పటి కేంద్రహోం మంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ నిజాం సర్కార్ మెడలు వంచిన రోజు అన్నారు.రాక్షస పాలన సంకెళ్ల నుండి తెలంగాణ విముక్తి పొంది భారతమాత ఒడిలో చేరిన రోజు తెలంగాణ విమోచన దినోత్సవం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు గర్శకుర్తి శిల్ప,సీనియర్ నాయకులు మామాడిపల్లి లింగన్న,నాయకులు బండారి రవి,సంకుటాల రాజేశం,లక్ష్మి,అంజలి,మహేష్, అంజి,వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమారం సంఘ అధ్యక్షులు అందె మహేష్ ఉపాధ్యాక్షులు జెజ్జారపు అశోక్,బెజ్జారపు విష్ణు,అందె రాములు, శ్రీహరి,బెజ్జారపు నరేష్, దూరిశెట్టి నరేష్,ప్రకాష్,అందె మురళి, గంగచారి,చింతల ప్రవీణ్,గ్రామ నాయకులు చెక్కపల్లి రఘు,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఉత్సవాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ నిమజ్జనం రోజున గత 30 సంవత్సరాల నుండి వస్తున్న సంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరం భజన బృందం వారి అద్యాయనం భజన పాటలు పాడుతూ నృత్యం చేస్తూ శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు యువతి,యువకులు శ్రీకృష్ణుడు,గోపికల వేశాదారణలతో నృత్యాలు చేస్తూ గ్రామ ప్రజలను మంత్రముగ్దులను చేశారు.చిన్ని కృష్ణుని వేశాధారణలో ఉన్న విద్యార్థులు ఉత్సాహంగా నాట్యం చేస్తూ జోరుగా హుషారుగా పాటలు పాడుతూ ఉట్టి కొట్టడం గోపికలతో నాట్యమాడడం చూడడానికి కన్నుల విందుగా ఆనందోత్సహాలతో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కండ్లపల్లి గ్రామ భజన బృందం ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఘనంగా రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు.మండల కేంద్రంలో తహశీల్దార్ ముంతాజిబ్ ఉద్దీన్ మండల పరిషత్ ఆఫీసులో ఎంపిడివో లక్ష్యాలు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కుమారస్వామి,వ్యవసాయ ఆఫీసులో ఏఈవో వినోద్,శిరీష,మండల విద్యాధికారి కార్యాలయంలో పిసివో నాగరాజు, సహకార సంఘాల్లో చైర్మన్లు,మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేకాధికారులు కార్యదర్శులు,అంగన్వాడీలు ఆశావర్కర్లు, ప్రభుత్వ, పాఠశాలలో హెచ్‌ఎంలు,జాతీయ పతకావిష్కరణ చేశారు. విద్యార్థి, విద్యార్థినిలకు స్వీట్లు పంపిణీ చేశారు.



## నేరాలు-దారుణాలు

### కరెంటు మోటార్ల కాపర్ వైర్లు అపహరించిన దుండగులు

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రం పక్క నుండి వరద కాలువ ప్రవహిస్తూ ఉంటుంది.దానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల రైతులు వ్యవసాయానికి మోటార్లు పెట్టుకొని నీటిని వాడుతుంటారు.ముఖ్యంగా దమ్మన్నపేట, మన్నెగూడెం,కల్వకోట,భీమారం గ్రామాల రైతులు మోటర్లు బిగించుకొని వ్యవసాయానికి నీరు వాడుతున్నారు.కానీ సోమవారం రాత్రి దాదాపు ఇరువై మోటార్ల ఫ్యూజ్‌లు తీసేసి కాపర్ వైర్లను కత్తిరించుకొని వెళ్లారు.ఎప్పటిలాగే రైతులు ఉదయాన్నే పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిచూడగా పీసులు తీసేసి వైరు కత్తిరించుకపోవడంతో రైతులు ఒక్కసారిగా షాక్ తిన్నారు.వరి ఈనే సమయంలో ఇలా జరగడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాగే చాలాసార్లు ఇలాంటివి జరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ సమీపంలో రైస్ మిల్ వద్ద మంగళ వారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గయాలు అయ్యాయి. హన్మాజీపేట గ్రామానికి చెందిన గడ్డం కిషన్ రెడ్డి, బండపల్లి గ్రామానికి చెందిన నిదానపు ఎల్లయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌కు స్థానికులు సమాచారం అందించారు. వెంటనే క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బండపల్లి నుంచి వేములవాడకు వెళ్తున్న ఎల్లయ్య ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో స్వచ్ఛత ప్రతిజ్ఞ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత క్యాంపెయిన్ 4.0పై అవగాహన కల్పిస్తూ మంగళవారం స్వచ్ఛతగా ప్రతిజ్ఞ నిర్వహించారు. సెప్టెంబర్ 16 నుంచి 30 సెప్టెంబర్ తేదీ వరకు శుభ్ర పరచవలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించడం, సరైన పద్ధతులలో రికార్డులను భద్రపరచడం, క్లీనింగ్ చేసి భద్రపరచాల్సిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్‌ను గుర్తించడం, అక్టోబర్ 02 నుంచి 31 వరకు గుర్తించిన టార్గెట్‌లను పూర్తి చేయడంపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, అఫిషియేటింగ్ ఎస్‌ఓటూ జిఎం సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డివైఎస్ఇ ఐఈ రాజన్న, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథన్, డివైపిఎం వేణుగోపాల్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ మహేందర్, జిఎం ఆఫీస్ ఉద్యోగులు, తదితరులున్నారు.



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుక

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అన్నారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాముల అమరేందర్, జగన్నాథ్ లక్ష్మణ్, నాయకులు సంగ లింగం, ఆడెపు మధు, మ్యాకల నర్సయ్య, విజయ్, శంకర్, రాజం, విజయ్, వెంకటేష్, మల్లేష్, రమేష్, రాజు, రమేష్, ప్రభాకర్, శేఖర్, రమేష్, ఆర్పీ వనిత, అంగన్‌వాడీ హిమగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్‌లు జాతీయ జెండావిష్కరణ చేశారు. మున్సిపల్ కార్యాలయంతో పాటూ పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గడి పాఠశాలలో...

పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సారెస్పీ క్యాంప్ గడి పాఠశాలలో ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్య భారతదేశంలో కలిసిన రోజు సెప్టెంబర్ 17, 1948సంవత్సరంలో విలీన దినోత్సవం అన్ని విద్రోహ దినమని మరికొందరు, సమైక్య దినోత్సవం అని రకరకాల భాషలు చెప్పబడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సమరశీల పోరాటా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణచందర్, సురేందర్, ధనలక్ష్మీ, కరాటే మాస్టర్ అల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సీపీఐ ఆధ్వర్యంలో...

76వ తెలంగాణ రైతాంగ పోరాట ఉత్సవాల సందర్భంగా సీపీఐ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అరుణ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు సుతారి రాములు మాట్లాడుతూ ఎంతో మంది



త్యాగధనుల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో కలిసిందన్నారు. ఈ పోరాటంలో 45వందల మంది అమరులయ్యారని, మూడు వేల గ్రామాలు విముక్తి చెందాయని 10క్షల ఎకరాల భూమి పంపిణీ చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో...

కథలాపూర్ : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ జెండా విష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిచాల సత్యనారాయణ, వెగ్యారపు శ్రీహరి, అల్లకొండ లింగాగౌడ్, నారాయణరెడ్డి, తిపిరెడ్డి అనంతరెడ్డి, అంజుగౌడ్, లవకుమార్, లింగారావు, రవి, గౌరిమియ, సతీష్, మొయినొద్దీన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



గల్ఫ్‌లో ప్రమాదవశాత్తు, ఆకస్మిక మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా కాంగ్రెస్ పార్టీ పక్షాన సీయం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యలను పట్టించుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు కొంతం రాజం, పెరుమాండ్ల సత్యనారాయణ, మహిపాల్‌రెడ్డి, బలిజ రాజరెడ్డి, నర్సయ్య, శంకర్, విజయ్, మల్లేష , భూమేష్, కిశోర్, అశోక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

కథలాపూర్, ప్రభాతవార్త



సకల సృష్టికి ఆదిగురువు విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవతలచే పూజలందుకుంటున్న విశ్వకర్మ చేతి వృత్తులకు ఆద్యుడని, సైన్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన భీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. విశ్వబ్రాహ్మణులు ఐకమత్యంతో ముందుకు సాగాలని, ఈ రోజే కార్మిక దినోత్సవంగా జరపడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటె సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, ఆంజనేయులు, లక్ష్మణ్‌చారి, శివ, సంతోష్, లతీష్, శ్రీనివాస్, శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని పోతారం గ్రామానికి చెందిన టీపీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య తండ్రి లింగయ్య ఇటీవల మరణించారు. కాగా ఆయన కుటుంబ సభ్యులను వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో చైర్మెన్ వన్నాల అంజిరెడ్డి,ఎంపీడీఓ కార్యాలయంలో వోదెల రామకృష్ణ, గ్రామ పంచాయతీలల్లో కార్యదర్శులు, సహకార సంఘాలల్లో చైర్మెన్లు,అయా పాఠశాలలో జాతీయ జెండాను ఏగర వేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పలువురు పాల్గొన్నారు.

## మహిళా కమీషన్ చైర్మన్ ను సన్మానించిన గౌడ నేతలు

రామగిరి-ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో మంగళవారం తెలంగాణ మహిళా కమీషన్ చైర్మెన్ నేరెళ్ళ శారద ను సన్మానించిన గౌడ నేతలు.పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మహిళా కమీషన్ చైర్మెన్ నేరెళ్ళ శారద గౌడ్ జాతీయ పథాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం అక్కడి నుండి ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్ కు వెళ్ళి స్థానిక నాయకులను కలిసారు.ఈ సందర్భంగా నేరెళ్ళ శారద గౌడ్ ను రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం అద్యక్షులు నాచగోని దశరథం గౌడ్,దాసరి శ్రీనివాస్ గౌడ్,శంకర్ గౌడ్,ఎరుకల బాలక్రిష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు.ఆ తరువాత పలు విషయాలపై చర్చించారు.



## " గల్ఫ్ " కార్మిక కుటుంబాలకు సర్కార్ బాసట..

### మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న తెలంగాణ కార్మికులు,ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ మేరకు సాధారణ పరిపాలన విభాగం(ఎన్ ఆర్ఐ)ఈ నెల 16 న ఉత్తర్వులు (జీఓ.ఎంఎస్ నెం205) జారీ చేసిందని ఆయన తెలిపారు.బహ్రెయిన్, కువైట్,ఇరాక్,ఒమన్,ఖతార్,సౌదీ అరేబియా,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి గల్ఫ్ దేశాల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక మంది కార్మికులుపని చేస్తున్నారని ఆయన తెలిపారు.చాలా యేళ్ళుగా గల్ఫ్ దేశాల్లోనే పని చేస్తున్న కార్మికులు పని ప్రదేశాల్లో జరిగే ప్రమాదాల వల్లనో,అనారోగ్య కారణాల వల్లనో కొందరు మృత్యువాత పడుతున్నారని,అలాంటి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగాఆదుకోవాలనే ఉద్దేశ్యంతో 5లక్షలరూపాయాల ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు నిర్ణయించిదని ఆయన వివరించారు.గ గల్ఫ్‌లో మరణించిన కార్మికుని వారసునికి లేదా కుటుంబ సభ్యులకు ఈ ఎక్స్‌గ్రేషియాను చెల్లిస్తారని, 07-12-2023 నుంచి రూ.5లక్షలు పొందేందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు.గల్ఫ్ కార్మికుల సమస్యలు,సంక్షేమాన్ని అధ్యయనం చేయడానికి ఒక సలహా కమిటి నియమిస్తున్నదని,గల్ఫ్ దేశాల్లో మన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,వలసలు,సంక్షమంవంటి పలు అంశాలను ఈ కమిటి అధ్యయనం చేస్తుందని ఎమ్మెల్యే డాక్టరన కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.అంతేకాకుండా గల్ఫ్ కార్మికుల కుటుంబాల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రస్తుతం ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కౌంటర్ల వద్ద ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి కార్యాలయం ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ ప్రభుత్వ విదాన సంస్థల్లో ప్రవేశాల కోసం గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాదాన్యత ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ప్రాతిపదికన ప్రవేశం కల్పిస్తారని,ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలు,సాధారణ పరిపాలన ప్రణాళిక విభాగం రెసిడెన్షియల్ కార్యక్రమాన్ని అమలు చేసే విభాగాలు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు,

# ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసమేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఎంతోమంది ఉద్యమవీరులు అమరులయ్యారని,ఆ సమయంలో జవహార్ లాల్ నెహ్రూ లాల్ బహూదూర్ శాస్త్రీ,సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి గొప్ప నాయకుల కృషితో నిజాంపాలన నుండి విముక్తి కలిగిందని అన్నారు.ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని త్వరలో అర్హులైన వారందరికీ తెల్ల రేషన్‌కార్డులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం విమోచన దినోత్సవం వేడుకలు

### - నిర్వహించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం,విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా ఘనంగా స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ మోడీజీ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా,సంతోషంగా ఉండాలని,మీ అద్బు తమైన నాయ కత్వంతో దేశప్రజలను ముందుకు తీసుకె ళ్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు కోరారు. విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా అప్పటి కేంద్రహోం మంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ నిజాం సర్కార్ మెడలు వంచిన రోజు అన్నారు. రజాకార్ రక్కసి మూకలను అణిచివేసిన రోజు,నిరంకుశ, బానిసత్వ రాచరిక,రాక్షస పాలన సంకేళ్ల నుండి తెలంగాణ విముక్తి పొంది భారతమాత ఒడిలో చేరిన రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సంద ర్భంగా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన అమరులను స్మరించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యా క్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,పుప్పాల సత్యనారా యణ,అక్కినపల్లి కాశీనాథం, నరేందుల శ్రీనివాస్,వేముల పోచమల్లు,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, చిట్ల గంగాధర్,అనవురం శ్రీధర్,కొత్తాకొండ బాలయ్య,తునికి అంజయ్య,సిరిపురం గంగారాం, ఎడమల వెంకట్‌రెడ్డి,గాధాసు భూమయ్య,వేముల దేవరాజం,కస్తూరి లక్ష్మారెడ్డి,మడిశెట్టి మల్లేశం,నల్ల నారాయణరెడ్డి,కట్ట విజయ్,ఎర్ర శ్రీనివాస్, రామచంద్రం,ప్రసాద్‌రావు,సంపత్‌రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పిఆర్టీయు టిఎస్ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నూతనంగా ఎన్నికైన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోయినిపల్లి ఆనంద్‌రావు,యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను వారు అభినందించారు.

## పొలాస పశు వైద్య ఉపకేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17న మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరించాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు జగిత్యాల రూరల్ మండలం పొలాస పశువైద్య ఉపకేంద్రంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ,జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబార్డినేట్ వనిత పలువురు పాల్గొన్నారు.



## ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలోని స్వచ్ఛత సేవా కార్యక్రమం ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గౌతంరెడ్డి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మంగళవారం స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పట్టణాలలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాల జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛతాభగీరథి స్వచ్ఛత ఏకీ సఫాయి సురక్ష కార్యక్రమాల ప్రజలను భాగస్వాములను చేస్తూ అవగాహన శ్రమదాన కార్యక్రమం చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో అడిషనల్ కలెక్టర్ అమ్మపేరు మీద ఒక చెట్టు చెట్లను నాటి అనంతరం పోస్టర్ ఆవిష్కరణచేసి స్వఛతహి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో రఘువరన్,డిఆర్డీవో సిబ్బంది కలెక్టరేట్ సిబ్బంది,ఎస్బిఎం కన్సలటెంట్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకావిష్కరణ చేశారు.మండల పరిషత్ ఆఫీసులో మండల ప్రత్యేకాధికారి సాయిబాబా,తహశీల్దార్ ఆఫీసులో తహశీల్దార్ జమీర్,మార్కెట్ ఆఫీసులో చైర్మన్ భీమ సంతోష్,ఐకెపిలో ఎపిఎం త్రివేణి ప్రభుత్వ ఆఫీసులో అధికారులు జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఎస్.రామ్‌రెడ్డి పర్యవేక్షకులు ఎన్.రవీంధర్‌రావు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా మొదలైన రెండవ రోజు గణనాథుల నిమజ్జనం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో గత 9 రోజులుగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రోత్సవాలు మంగళవారం నిమజ్జనంతో ఘనంగా ముగిశాయి. పట్టణవ్యాప్తంగా నవరాత్రులు గణనాథునికి భక్తిశ్రద్దలతో పూజలు పలు మండపాల వద్ద నిర్వాహకులు చిన్న,పెద్ద గణపతులతో తేడా లేకుండా గణపతి చేతిలో ఉన్న లడ్డుని వేలం వేశారు.వాహనాలను ప్రత్యేకంగా అలంకరించారు.బ్యాండ్ మేళాల మధ్య యువకులు,యువతులు,మహిళలు డ్యాన్సులు చేస్తూ నిమజ్జనంలో పాల్గొన్నారు.జగిత్యాల పట్టణ,రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకున్నారు.నిమజ్జనంలో పలుసంఘాల కార్యవర్గ సభ్యులు యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కలసికట్టుగా విశ్వకర్మ జయంతి వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల మన్నెగూడెం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఇట్టి వేడుకకు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ మేము పనికొరకు ఎక్కడెక్కడో వుంటూ జీవనం సాగిస్తున్న విశ్వకర్మ జయంతి రోజు తప్పకుండా మేమందరం మా సొంత గ్రామానికి వచ్చి ఇలా కలిసికట్టుగా జయంతి వేడుకలు ఘనంగా జరుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పెడిమల్ల ప్రభాకర్,క్యాషియర్ తోగిటి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు మద్దెనపల్లి గంగాధర్,పెడిమల్ల గంగాధర్,తోగిటి సత్యం,శంభోజి మహేంధర్,పడకంటి సత్యం,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్బంగా ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరణ

భీమారం,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మంగళవారం రోజున భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధు సూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు గుర్రాల హరికృష్ణ, లక్ష్మినారా యణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

రుద్రంగి, ప్రభాతవార్త.



సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బిఆర్ఎస్ నాయకులతో కలిసి బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమానపరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతీ ఒక్కరూ ఖండించాలని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, నాయిని రాజేశం, చెప్యాల గణేష్, నాగులపల్లి రవి, అల్లూరి గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్, తలారి నర్సయ్య, కొడగంటి శ్యాం, నరేష్, ఆకుల గంగాధర్, గొల్లెం నర్సింగ్, బాబా, తర్రె గంగారెడ్డి, పెద్దులు, మోహన్‌తోపాటు తదితరులున్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వతంత్రం సిద్ధించిన తెలంగాణ రాష్ట్రానికి మాత్రం సిద్ధించలేదని, అప్పటి నైజాం రజాకార్ల పాలనలో తెలంగాణ ప్రాంతం ఉండేదని అన్నారు. 17 సెప్టెంబర్ 1948లో తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో విలీనం చేయడం జరిగిందని తెలిపారు. స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందుంజలో ఉందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజును ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించి, సిఎం రేవంత్ రెడ్డి పాలనలో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు మండల ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగం గౌడ్, లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, పెద్దూరి తిరుపతి, బైరనేని రాము, కటకం రాజు, మోర లక్ష్మీరాజం, పొన్నాల పరశురాములు, పొన్నం లక్ష్మణ్, చుక్క శేఖర్, చెన్నమనేని ప్రశాంత్, పయ్యావుల శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్, మునిగల రాజు, ఎగుర్ల ప్రశాంత్, బాలు, భరత్, మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన పిల్లి లక్ష్మి దేవ రాజు అమ్మనాన్నల జ్ఞాపకార్థంగా కూతురు రజిత సంతోష్ గౌడ్‌లు వృద్ధాశ్రమంలో సుమారు 26 మంది వృద్ధులకు భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగం నరేందర్ గౌడ్, గుగ్గిళ్ల అజయ్, నగునూరి రవి, అజయ్, పవన్, అబ్బాగోని వెంకటేష్, అనూష్, శ్రీ, శ్రీవర్ధన్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

రుద్రంగి, ప్రభాతవార్త.

రుద్రంగి మండల వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు గంగం మహేష్, చెలుకల తిరుపతి, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, కొమురె శంకర్, దయ్యాల కమలాకర్, కెసి రెడ్డి, నర్సరెడ్డి, దాసరి గంగరాజులతోపాటు నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్‌లో ఘనంగా వినాయక నిమజ్జపన వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వినాయకుని ఉత్సవాలకు సహకారం అందించిన క్లబ్ సభ్యులు జలగం ప్రవీణ్ (టోనీ), మోర రాజు, అంకారపు రవీందర్, మోర లక్ష్మి రాజం, సామల గణేష్, కాసర్ల రామచంద్రా రెడ్డి, పెద్దూరు తిరుపతి, లింగాల భూపతి, బండి దేవదాస్‌లను ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో వినాయకుని శోభయాత్ర వైభవంగా సాగింది. ఈ శోభయాత్రలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడమల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగు అంజయ్య, ప్రధాన కార్యదర్శి సామల గణేష్, సహాయ కార్యదర్శి ముక్క వాసు, కోశాధికారి జూకంటి శంకర్, సంస్కృతి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ సభ్యులు మచ్చ శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, కోడం రమేష్, జనార్ధన్ రెడ్డి, హనుమంత రెడ్డి, బాల్ రెడ్డి, పరశు రాములు, క్లబ్ సభ్యులు తదితరులున్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పాలనాధికారి బి.సత్య ప్రసాద్ తన క్యాంప్ ఆఫీస్‌తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు,గౌతంరెడ్డి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## వినాయకునికి ఘనంగా అభిషేకం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు చక్కెర అభిషేకము, సువర్ణ పుష్పాభిషేకం వినాయకుడికి ఇష్టమైన 21 రకాల ఆకులతో బిల్వార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి మొక్కులు చెల్లించారు. కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి గారు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు గారు, చాడ చందు గారు, పుల్లూరి జగదీశ్వర్ గారు, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవాయలం అధ్యక్షులు చాడ సురేష్, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, ఎలగందుల అజయ్, చిట్టిమిల్లి శ్రీనివాస్, బండారి గోపి, దొంతుల సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :



బిజెపి కార్యాలయంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ కేకు కట్‌చేసి పుట్టినరోజు సంబరాలు ఘనంగా జరిపారు. పట్టణ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ దేశమే దేహంగా బతుకుతూ మహర్షి ధర్మమే తన ఊపిరిగా జీవిస్తున్న సాహసి దేశ మితమే తన అభిమతంగా సాగుతున్న తపాసి నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొడ్లరమేష్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి, బొడ్డ నాగేష్, సత్యనారాయణ గౌడ్, లావణ్య శ్రీనివాస్ రజిని కుమార్, తోకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పథకావిష్కరించిన మున్సిపల్ చైర్మన్

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి రణవేణి సుజాత సత్యనారాయణ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, వైస్ ఛైర్మన్ చంద్రశేఖర్ రావు, మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్‌ఐ అక్షయ, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ముజీబ్ కౌన్సిలర్, మొరపు గంగాధర్, నాయకులు బర్ల రమేష్, ఊజగిరి శ్రీనివాస్, రాజారామ్, హనుమాన్లు, మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.



# నిమ'జ్జనం'

- జిల్లా వ్యాప్తంగా గణనాథుడికి ఘనంగా వీడ్కోలు
- నృత్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య శోభయాత్రలు
- భారీగా బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- మానేరు తీరంలో వినాయకుల నిమజ్జనం
- వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త ః



దేవగణాలకు అది పతిగా..తొలి పూజలందుకునే వేల్పుగా...విఘ్న నివారకుడిగా భక్త జనుల నిత్య పూజలందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. మంగళవారం జిల్లా కేంద్రమైన సిరిసిల్లతో పాటు జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనం ఘనంగా జరుపుకున్నారు. అంగరంగ వైభవంగా తీర్చిదిద్దిన ప్రత్యేక వాహనాలపై వినాయకులను నిర్వాహకులు తరలించారు. కోలాటాలు, నృత్యాలు, పాటలు, భాజభజేంత్రీల మధ్య భక్తి శ్రద్ధలతో విఘ్ననాయకునికి ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లాలో సుమారు 22 వందల వినాయక విగ్రహాలను



ప్రతిష్టించగా గత రెండు రోజులుగా నిర్వాహకుల పలు వినాయకులను నిమజ్జనం చేశారు. స్థానిక గాంధీ చౌక్‌లో హిందు ఉత్సవ సమితి ఆద్వర్యంలో వచ్చిన వినాయక విగ్రహాలకు స్వాగతం పలుకుతూ నిమజ్జనానికి తరలించారు. మానేరు వాగులో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మద్యమానేరు బ్యాక్ వాటర్ పెరగడంతో కొంత ఇబ్బంది జరిగినప్పటికి బ్రిడ్జి వద్ద నిమజ్జనాలకు మున్సిపల్ ఆద్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆద్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సారి వినాయకులను త్వరగా తరలించేందుకు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణంలో 350 మంది సిబ్బందిని పోలీసులు బందోబస్తు కోసం వినియోగిస్తున్నారు. 25 సిసి కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. నిర్వహకులకు చెప్పి తొందరగా నిమజ్జనానికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. నిమజ్జన వేడుకలను చూసేందుకు పట్టణంలోని ప్రజలు తరలివచ్చారు. వినాయక లడ్డూల వేలంలో పలువురు వేలాది రూపాయలు పాడి దక్కించుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, కెకె మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిందం చక్రపాణి, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మిక కుటుంబాలకు సర్కార్ బాసట

**రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తాం**

**మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**మానకొండూర్, ప్రభాతవార్త :** గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ కార్మికులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈమేరకు సాధారణ పరిపాలన విభాగం(ఎన్ఆర్ఐ)ఈనెల 16న ఉత్తర్వులు(జీవో ఎంఎస్ నెం.205)జారీ చేసిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఒమన్, ఖతార్, సౌదీఅరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి గల్ఫ్ దేశాల్లో తెలంగాణ రాష్ట్రం నుండి వెళ్లి వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. చాలా ఏళ్ళుగా గల్ఫ్ దేశాల్లోనే పనిచేస్తున్న కార్మికులు పని ప్రదేశాల్లో జరిగే ప్రమాధాల వల్లనో, అనారోగ్యం కారణాల వల్లనో కొందరు మృత్యువాత పడుతున్నారని, అలాంటి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలనే ఉద్ధేశంతో రూ.5లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు నిర్ణయించిందని వివరించారు. గల్ఫ్‌లో మరణించిన కార్మికుని వారసునికి లేదా కుటుంబ సభ్యులకు ఈ ఎక్స్‌గ్రేషియాను చెల్లిస్తారని, 07,12,2023నుంచి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలు, సంక్షేమాన్ని అధ్యాయనం చేయడానికి ఒక సలహా కమిటీ నియమిస్తుందని, గల్ఫ్ దేశాల్లో మనకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వలసలు, సంక్షేమం వంటి పలు అంశాలను ఈ కమిటీ అధ్యాయనం చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అంతేకాకుండా గల్ఫ్ కార్మికుల కుటుంబాల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రస్థుతం హైదరాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కౌంటర్ల వద్ద ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి కార్యాలయం ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారని తెలిపారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ప్రతిపాదికన ప్రవేశం కల్పిస్తారని, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, సాధారణ పరిపాలక ప్రణాళిక విభాగం, రెసిడెన్షియల్ పాఠశాలల కార్యక్రమాన్ని అమలు చేసే విభాగాలు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు.



# నిజాం పరిపాలన అంతమొంది... ప్రజాస్వామ్య పరిపాలన మొదలైన రోజుది

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** నిజాం పరిపాలన అంతమొంది... ప్రజాస్వామ్య పరిపాలన మొదలైన రోజుఇదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్‌మీట్ లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ మాట్లాడుతూ.... నిరంకుశ నిజాం పీడ విరుగుడైన రోజు... రాక్షాస రజాకార్ల పైశాచిక కృత్యాలకు చరమగీతం పాడిన రోజు అని, రాక్షసుల పాలన నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పొందిన రోజు అని, ఎందరో తెలంగాణ ప్రజల పోరాటాల ఫలితంగా మరెందరో తెలంగాణ వీరుల బలిదానాల ఫలితంగా నిజాం నిరంకుశ కబంధహస్తాల నుండి తెలంగాణ రాష్ట్రం స్వేచ్ఛ వాయువులు పీల్చిన రోజు సెప్టెంబర్ 17 వ తేది అని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికి తెలంగాణ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**తెలంగాణ ఆత్మ గౌరవంతో ఆటలా....** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన డా.బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం అమరుల స్ఫూర్తికి ప్రతీక అయిన అమరవీరుల జ్యోతి మధ్యలో ఒక పార్టీకి చెందిన రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం బాధాకరమని ఈ మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పేర్కొన్నారు. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోయినిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి



విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. గత ఏడాది కేసిఆర్ ఇక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకోని బేస్‌మెంట్ కూడా కట్టించారని చెప్పారు. ఇవాళ ఏ సందర్భం ఉందని విగ్రహ ఆవిష్కరణ చేశారని సిఎంను ప్రశ్నించారు. గత కేసిఆర్ పాలనలో రాజీవ్ గాంధీ పెట్టిన పేర్లను మార్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ ఎంపిపి సత్తినేని మాధవ్, మాజీ వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అజ్జు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐరెడ్డి మల్లారెడ్డి, గుంటి శంకర్, భీమనాథుని రమేష్, నల్లగొండ అనిల్ కుమార్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, బాపు రెడ్డి, బోయిని రాజు, బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. ప్రజాపాలన దినోత్సవ పురస్కరించుకుని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలి ప్రధాని కాంగ్రెస్ పార్టీ నాయకులు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ తెలంగాణపై ప్రత్యేక చొరవ తీసుకొని రాజకార్ల ఆగడాలను అరికట్టి తెలంగాణ తల్లి సంకెళ్ల నుండి విముక్తి చేసి భారతదేశంలో విలినం చేయడం జరిగిందని గుర్తచేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గౌరి శంకర్, నాయకులు ఎర్ర నర్సయ్య, బంగ్లా రాజుగౌడ్, పెద్దవేని మల్లయ్య, యాదుల్లా, దేశెట్టి రాజశేఖర్, జంగం రాజు, గుడికాడి కుమార్, భుక్య విఠల్, కొక్కు రాజం, అన్నం కృష్ణమూర్తిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ తల్లిని అవమాన పర్చడాన్ని నిరసిస్తూ మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ సర్పంచ్‌లు మోతె రాజిరెడ్డి, రాజు, శివయ్య, నాయకులు గంద్యాడపు రాజు, హన్మంతరెడ్డి, నాగరాజుగౌడ్, కమ్మరి రాజరాం, దేవేందర్, బండ రమేష్, నవాజ్‌ఖాన్, బాల్‌కిషన్‌రావులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు


గంభీరావుపేట, ప్రభాతవార్త:

విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. జయంతి వేడుకలను పురస్కరించుకుని విశ్వకర్మ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందచేశారు, స్వర్ణకారు, మన్మయ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో స్వర్ణకారు, మన్మయ సంఘం నాయకులు రాజరాం, రాజేష్, రాధాకిషన్, శ్రీనివాస్, అల్లపల్లి శ్రీనివాస్, రమేష్, నరేష్, నాగరాజు, మిట్టపల్లి రాజయ్యాచారి, చేపూరి అంజయ్య, చేపూరి బైరయ్య, వెంకయ్యగారి రమేష్, చేపూరి సత్యనారాయణ, మిట్టపల్లి బాల్‌రాజులతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ డివిజన్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవాలు






## గ్రామాలు, పట్టణాల సమగ్ర అబివృద్ధికి.. అంకితమవుదాం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంతంలో ఆనాడు నిజాం పాలన నుండి విముక్తి పొందిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవంగా (తెలంగాణ ప్రజల పాలన దినోత్సవంగా) అధికారికంగా ప్రకటించడంతో ఈ మహోత్తర దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో మున్సిపాలిటీ కార్యాలయాలు, ఎంపిపి కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేష్‌బాబు, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ గందె రాదిక శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఐదు మండలాల పరిధిలో ఎంపిడివో కార్యాలయాలలో, మండల అభివృద్ధి అధికారులు, తహసిల్దార్ కార్యాలయాలలో స్థానిక ఎమ్మార్వోలు, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా జమ్మికుంట, హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్మన్‌లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధికలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం నాటి నైజం ప్రభుత్వం నుండి విముక్తి పొందిన సెప్టెంబర్ 17వ తేదిని ప్రజాపాలన దినోత్సవంగా గుర్తించడం, సమగ్ర గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో గ్రామస్థాయి మొదలుకుని, పైస్థాయి వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు పథకాల అమలులో శాస్త్రీయంగా ముందుకు అడుగులు వేస్తే.. ఆశించిన ఫలితాలు దక్కుతాయని, అప్పుడే గ్రామాలు, మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో ఉంటాయని రాజేశ్వర్‌రావు, రాధికలు అన్నారు. తెలంగాణ ప్రజలు పాలన దినోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో ప్రజలే స్థానిక కనీస అవసరాలను గర్తిస్తూ.. అధికార పాలన యంత్రాంగంతో మమేకం అవుతూ తమ వంతు సహాకారాలు అందించినప్పుడే.. సమగ్ర అభివృద్ధి సహాకారం అవుతుందని రాజేశ్వర్‌రావు, రాధికలు అన్నారు. ప్రజాపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో స్వచ్ఛ్ హుజురాబాద్ కార్యాక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ్ హుజురాబాద్ తయారు కావడానికి పట్టణ ప్రజల సంపూర్ణ సహాకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్, అదికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రజాపరిపాలన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు మహ్మద్ అయాజ్, సమ్మయ్య, మేనేజర్లు భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొనగా, హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబు, తహసిల్దార్ కార్యాలయాలలో రమేష్‌బాబు, సురేష్, కనకయ్యలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాపరిపాలన దినోత్సవాలలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.

### హుజురాబాద్‌లో ఘనంగా పెరియర్ రామస్వామి..

# 146వ జయంతి వేడుకలు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారతదేశంలో నాటుకు పోయిన మూడనమ్మకాలపై.. ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి, వారిలో సామాజిక స్పృహలను నింపడానికి, అణగారిన ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పెరియర్ ఇవి రామస్వామి నాయర్ గొప్ప సంఘ సంస్కర్తగా, హేతువాదిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ జెఎసి నాయకులు సీనియర్ జర్నలిస్టు ఆవునూరి సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాలలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెరియర్ ఇవి రామస్వామి జయంతి వేడుకలను, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, కేకు కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆవునూరి సమ్మయ్య మాట్లాడుతూ హేతువాద మూఢనమ్మకాలపై.. సుదీర్ఘ పోరాటం నాస్తికవాద రాజకీయాలలో పెను మార్పులు తెచ్చిన గొప్ప నాయకుడని, కుల నిర్మూలన, వితంతు వివాహాలను ప్రోత్సహించిన సంఘ సంస్కర్త అని సమ్మయ్య కొనియాడారు. దేశంలో ఆలయాలలో నిమ్నజాతుల ప్రవేశాలు, బ్రాహ్మణీయంపై సుదీర్ఘ పోరాటం జరిపిన కృషి వలుడని ఆయన కృషితో తమిళనాడు రాష్ట్రంలో బిసి నాయకత్వాన్ని బలోపేతం చేసిన గొప్ప నాయకుడన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సమకాలికుడైన మహానీయుని జన్మదినం మనమందరం జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఇప్పటికి ఎస్సి, బిసి, మైనార్టీ కోసం ఐక్యత కోసం మనమంత పోరాటం చేయవల్సిన అవసరం ఎంతైన ఉందని, నేటి యువతరానికి ఆవునూరి సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట్రాజం, మున్సిపల్ కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, జెఎసి నేతలు వేల్పుల రత్నం, పల్కాల ఈశ్వర్‌రెడ్డి, పాక సతీష్, ఇల్లందుల సమ్మయ్య, గొర్రె చిరంజీవి, బండ కిషన్, వేల్పుల ప్రభాకర్, లెంకల సార్యాలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించే వినాయక.. సెలవికా..!





## - జన నీరాజనాల మధ్య విఘ్నేశ్వరుని నిమజ్జనం

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్లలో 11 రోజులుగా విశేష పూజలు, అభిషేకార్చనలు అందుకున్న వినాయకునికి ప్రజలు మంగళవారం వీడో ్కలు పలికారు. గౌరి సుతునికి ఘన వీడ్కోలు పలికి గణనాథుడా ఇక సెలవని స్థానిక వినాయక సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళాశాల మైదానికి వినాయక విగ్రహ రథాలన్ని తరలివచ్చాయి. కళాశాల మైదానమంతా డప్పు చప్పుల్లు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, భక్తుల కోలాహలతో నిండిపోయింది. ఈ శోభాయాత్ర కాలేజి గ్రౌండ్, నందీచౌక్, కార్గిల్‌చౌక్, గాంధీరోడ్, జవహార్‌రోడ్, అంబేద్కర్ రోడ్‌ల మీదుగా వినాయక సాగర్‌వరకు కొనసాగింది. ఈ క్రమంలో జన నీరాజనాలు, డప్పు చప్పుల్లు, భక్తి భజన కీర్తనలు, సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా చిందులు వేస్తూ వినాయక సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం చేసే వాగు ప్రాంతాలను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, సీఐ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్‌లతో పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బట్టు తిరుపతి, తహశీల్దార్ కిషన్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**వినాయక రథాల విజేతలు....** కోరుట్ల మున్సిపల్ పక్షాన నిర్వహిస్తున్న వినాయక రథాల అలంకరణలో స్నేహశీలి యూత్ (ప్రథమ), యువసేన యూత్ (ద్వితీయ), యువతరం యూత్ (తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అందమైన వినాయక విగ్రహ రథాలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అలాగే కోరుట్ల పోలీసు పక్షాన సమయానికి కళాశాల మైదానంకు వచ్చిన పద్మశాలీ సంఘం వారికి ప్రోత్సహక బహుమతి ప్రత్యేకంగా అందజేశారు. వినాయక నిమజ్జన సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కోరుట్ల సీఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మున్సిపల్ శాఖ పక్షాన భక్తులు, నిర్వాహకులకు ఇబ్బందులు కలుగకుండా కాలేజీ గ్రౌండ్, ప్రధాన కూడళ్లు, వినాయక సాగర్ వద్ద ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు.





## ఘనంగా విశ్వ కర్మ జయంతి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మండలంలోని పెగడపల్లి,గంగారం గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్యగౌడ్,నూనేటి సంపత్‌యాదవ్,మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. పెగడపల్లి,గంగారం గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మాణాన్ని కృషి చేయాలని ఇరు గ్రామాల విశ్వబ్రాహ్మణులు కోరారు. అనంతరం నాయకులకు విశ్వ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మతోనే సృష్టి ఉద్భవించిందని విశ్వకర్మ జయంతిని పండుగలా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. విశ్వకర్మ జయంతి విశ్వబ్రాహ్మణులు కాకుండా ప్రతి ఒక్కరు జరుపుకోవాలని వారు కోరారు. విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మాణం కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే కమిటీ హాల్ భవనాలు పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బసవపత్రి సదానందం,గంగారం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ధరణి మణికంఠచారి,మాజీ సర్పంచులు ఆరెల్లి సుజాత రమేష్,కొనుకటి మల్లారెడ్డి,విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి అశోక్,నెదురు రమేష్,తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన అంతమై భారతదేశం మొత్తం స్వతంత్ర సంబరాలు జరుపుకుంటే, దేశం నడి మధ్యలో ఉన్న హైదరాబాద్ మాత్రం నిజాం పాలనలో ఉందని, హైదరాబాద్ సంస్థానం స్వేచ్ఛ వాయువు పీల్చుకోవడానికి ఏడాదికి పైగా సమయం పట్టిందని, తెలంగాణ నిజమైన స్వాతం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమెచన దినోత్సవ వేడుకలను మంగళవారం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు నిజమైన స్వాతంత్ర దినోత్సవమైన సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుకోలేని దౌర్భాగ్యస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురి ప్రధాన రహదారి పక్కన చెట్ల మొక్కలను స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి నాటారు. అనంతరం బీజేపీ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు, జిల్లా, రాష్ట్ర ముఖ్య నేతలతో గంగాడి కృష్ణ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాను మెంబర్షిప్‌లో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి బీజేపీ శ్రేణులంతా తగిన కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగ శోభ, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బంగారు రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, దండు కొమురయ్య, పుప్పాల రఘు, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో ఎస్వి బీసీ జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సెప్టెంబర్ 15వ తేదీన అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భాగంగా కరీంనగర్ శ్రీ వెంకటేశ్వర బాలుర జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థి శిలవేరు పవన్ కుమార్ అండర్ 17 విభాగంలో పాల్గొని ఇండి విజువల్ కటాలో తగిన ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో, కుమిటి విభాగంలో ప్రథమస్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు పవన్‌కుమార్‌ని అభినందించారు. చదువుతోపాటు ఆత్మరక్షణకు ఇలాంటి, కరాటే కుమిటీలు దోహదపడుతాయని, విద్యార్థికి శిక్షణ ఇచ్చిన కరాటే ఉపాధ్యాయున్ని తగిన ప్రోత్సాహం అందించిన విద్యార్థి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం అభినందించారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు ఆలిండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో పతకాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థులకు ఆల్‌ఇండియా చాంపియన్‌షిప్‌లో బంగారు, రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరాటే క్రీడ ద్వారా ఆత్మరక్షన పొందవచ్చని, ప్రపంచంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అన్నారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించినటువంటి ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో పాఠశాలకు చెందినటువంటి ఎన్ సిద్విక్ కరాటేలోని కుమిటెలో మొదటి స్థానంతో పాటు బంగారు పతకం, తోట స్వామి, కరాటేలోని కటా విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు రజత పతకం, కె.సాయి తన్వి వ్యక్తిగత కటా విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు రజత పతకం, ఆర్.శివరణ్య సెగహ వ్యక్తిగత విభాగంలో ద్వితీయ బహుమతి, రజత పతకం, పి.శత్రుఘ్ను కరాటేలోని కటా విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు రజత పతకం గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్‌లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** హైదరాబాదులోని గాంధీభవన్‌లో మంగళవారం ఉదయం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో నిరంతరం ప్రజా శ్రేయసే లక్ష్యంగా అవిశ్రాంతంగా పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

## పోస్టర్ మేకింగ్‌లో ప్రథమ బహుమతి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జిల్లా స్థాయిలో కౌమార విద్య కార్యక్రమం ఆధ్వర్యంలో పోస్టర్ మేకింగ్ విభాగంలో ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల కరీంనగర్‌లో ఎనిమిదవ తరగతి చదువుకున్న కుంచం అక్షయ్ ప్రథమ బహుమతిని గెలుచుకుని సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంస పత్రం పొందినట్లు ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి అత్యుత్తమ శిక్షణను అందించిన జీవశాస్త్ర బోధకులు అనసూరి నటరాజ చారి, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు పబ్బతి రఘులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వర్ రావు, లింగారెడ్డి, వసుంధర, మాధురి, కృష్ణమూర్తి గౌడ్, దివాకర్, ఫయజ్ అలీ, తిరుపతి రెడ్డి, ఆనందం, బాలయ్య తిరుపతి, సునంద, పవన్ కుమార్, రజిత, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 19న జర్నలిస్టుల ఆమరణ నిరాహార దీక్ష

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో గత 25 సంవత్సరాల నుండి పత్రిక వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కొంతమంది అర్హులైన జర్నలిస్టులను కాదని గత ప్రభుత్వంలో అనర్హులైన వారికి ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేశారని సీనియర్ జర్నలిస్టులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ప్రకటనలో గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు భజన చేసే నాన్ అక్రిడేట్ జర్నలిస్టులకు సైతం లక్షల రూపాయలు విలువచేసే ఇళ్ల పట్టాలను మంజూరు చేశారని ఆరోపించారు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని కోరుతూ, 19న కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఇళ్ల స్థలాల పట్టాలు రాని జర్నలిస్టులు ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధమైనట్లు వెల్లడించారు.

## షూటింగ్ బాల్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఈనెల 8న షూటింగ్ బాల్ అసోసియేషన్ నిర్వహించిన 43వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో స్థానిక అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్ 10వ తరగతి విద్యార్థి జి.ప్రిన్స్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యాడు. కాగా ఈనెల 18న కరీంనగర్ జిల్లా కురిక్యాలలో ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడని పాఠశాల డైరెక్టర్ వియుఎం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు రాష్ట్ర స్థాఇకి ఎంపికైన జి.ప్రిన్స్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, పిఈటీలు జెట్టి శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో గల క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కమీషనరేట్ కార్యాలయం(సీపీఓ)లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(పరిపాలన, శాంతిభద్రతలు) ఎ.లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ రావు, ఎస్బీఐ సృజన్ రెడ్డి, ఆర్ఐలు, కుమారస్వామి, శ్రీధర్ రెడ్డిలతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన సూపరింటెండెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల వ్యాప్తంగా సెప్టెంబర్ 17వ తేదీ పురస్కరించుకొని ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం రోజున ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కె రమేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ ఖాజామోయినుద్దీన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బండి రాజేష్, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డిలు ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, వివిధ పార్టీల నాయకులు ఐరెడ్డి సత్యరాయణరెడ్డి, చిటుమల్ల రవీందర్, పూదరి వేణు, సాంబారి బాబు, దాసరి ప్రవీన్‌కుమార్, పోతరవేని శ్రీనివాస్, ముద్రకోల రాజయ్య, పూల లచ్చిరెడ్డి, ఎనగంధుల లక్ష్మన్, శివ, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి బిజెపి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక్ బస్టాండ్ వద్ద తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశానికి వర్తకం కోసం వచ్చిన ఆంగ్లేయుల నుండి దేశానికి 1947 లో స్వాతంత్య్రం వస్తే రజాకార్ల పాలనలో ఉన్నటువంటి తెలంగాణ, మహారాష్ట్రలోని కొంత భాగం, కర్ణాటకలోని కొంత భాగంకు స్వాతంత్ర్యం రాలేదని పేర్కొన్నారు. కానీ ఉక్కు మనిషి, దేశ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకోని సంస్థానాలను అన్నింటిని ఏకం చేసి తెలంగాణ ప్రజలను రజాకార్ల పాలన నుండి సెప్టెంబర్ 17, 1948 విమోచనం కలిగించిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహా చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరిశురాములు, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి, బిజెపి నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, సారంపల్లి రాజు, బిజెపి ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజూరి కిరణ్, శ్రావణపల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్, బోయిని ప్రసాద్, రేగురి సంతోష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బోయినిపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఎదిగి మూడు సార్లు ముఖ్యమంత్రిగా, మూడుసార్లు ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి గొప్ప పేరు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి, దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడుతూ కేక్ కట్ చేశారు. మోదీ ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, బిజెపి చొప్పదండి నియోజకవర్గం దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, బిజెపి మండల ఉపాధ్యక్షులు భోగోజి గంగాధర్ చారి, బిజెపి మండల కార్యదర్శి బూరుగుపల్లి శ్రీనివాస్ చారి, సారంపల్లి రాజు, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి మినుకుల శ్రీనివాస్, రాజూరి కిరణ్, శావణపల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్, మంద రవి, బూత్ అధ్యక్షులు సింగరి వెంకటేష్, ఎడపల్లి చంద్రయ్య, బోయిన్ ప్రసాద్, ఎడపల్లి మహేష్, శావనపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి మహోత్సవ వేడుకలు



**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉదరి నరసింహా చారి ఆధ్వర్యంలో విశ్వ కర్మ జయంతి సందర్భంగా విశ్వ కర్మ భగవానుని చిత్రపటానికి మండల విశ్వ బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడు సృష్టికి మూలం అని, అతని నుంచి పంచబ్రాహ్మలు వచ్చారని, వారే విశ్వ బ్రాహ్మణులు అని, విశ్వ బ్రాహ్మణులు దేవాయాలు నిర్మాణంలో విగ్రహాలు చెక్కే వారు, ఇనుము, కర్ర పని చేసే వారు, బంగారం పనిచేసే వారు, ఇత్తడి పని చేసే వారు విశ్వబ్రాహ్మణులు అని, ఈ విధంగా వీరి కృషి మరవరానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉద్దారి నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి పాలోజి జగదీశ్వర చారీ, కోశాధికారి బోగోజీ గంగాధర్ చారి, ఉపాధ్యక్షుడు నరసింగోజు, నాగభూషణం, బోగోజు భూమయ్య, మోగులోజు లక్ష్మీరాజం, కనపర్తి హన్మాండ్లు, అక్కపల్లి శంకరయ్య, రాజేందర్, ప్రసాద్, వుదరి రమేష్, రాజూరి కిరణ్, లక్ష్మణ్, కిరణ్, కైతోజు మల్లేశం, ప్రవీణ్, నర్దింగోజు హన్మండ్లు, కనపర్తి సత్తయ్య, రజనీకాంత్, రాజూరి రాములు, బూరుగుపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, పరమేష్, వెంకటచారి, రాజశేఖర్, రాజేశం, సదానందం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ విమోచనం

### బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఎంతో మంది అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రానికి విమోచనం లభించిందని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జమ్మికుంట పట్టణంలోని బిజెపి కార్యాలయం దగ్గర కార్యకర్తలతో కలిసి మల్లేష్ జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకోని బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశానికి వర్తకం కోసం వచ్చిన ఆంగ్లేయుల నుండి దేశానికి 1947 లో స్వాతంత్య్రం వస్తే రజాకార్ల పాలనలో ఉన్నటువంటి తెలంగాణ, మహారాష్ట్రలోని కొంత భాగం, కర్ణాటకలోని కొంత భాగంకు స్వాతంత్ర్యం రాలేదని పేర్కొన్నారు. కానీ ఉక్కు మనిషి, దేశ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకోని సంస్థానాలను అన్నింటిని ఏకం చేసి తెలంగాణ ప్రజలను రజాకార్ల పాలన నుండి సెప్టెంబర్ 17, 1948 విమోచనం కలిగించిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికాల స్వరూప, మేక సుధాకర్ రెడ్డి, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, పత్తి జనార్ధన్ రెడ్డి, ఉడుగుల రవి కుమార్, గర్రెపల్లి నిరూప రాణి, ఎండి. రజియా, రాపల్లి ప్రవీణ్, మాదాడి సమ్మిరెడ్డి, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, తాళ్ళపల్లి తిరుపతి, యంసాని సమ్మయ్య, కేశ స్వరూప, కనుమల లక్ష్మి, కొండ్ల సులోచన, మిల్పూరి రాజు, మోతే అర్జున్, వొల్లాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

# మానవ సేవయే మాధవ సేవ

### ఆశ్రమానికి అండగా ఉంటాం...

### వొడితల కుటుంబ సభ్యులు....

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల రాజేశ్వర్ రావు సతీమణి శారద దేవి వర్ధంతి సందర్భంగా సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భోజనంతో పాటుగా పండ్లు, స్వీట్లు, అప్పడం, మజ్జిగ పదార్థాలు పంపిణీ చేశారు. ఆశ్రమ అభివృద్ధికి చేయూతనిస్తున్న వొడితల కిషన్ రావు, వొడితల శ్రీనివాస్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఆశ్రమ వ్యవస్థాపకులు బుచ్చి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆటో నగర్ యూనియన్ ప్రెసిడెంట్ పరంకుశం కృష్ణ స్వామి దంపతులు, డాక్టర్ బుచ్చి బాబు, సంతోష్, ప్రముఖ వ్యాపారవేత్త ముక్క బాబాన్న, పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు, ఆశ్రమ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామ శివారులో గల శ్రీ బ్రహ్మంగారి దేవాలయంలో మంగళవారం విశ్వబ్రాహ్మణ పురోహితులు



ముత్తోజు వెంకటస్వామి, పోలోజు సుమన్ చారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం గణపతి పూజ, గాయత్రి విశ్వకర్మ, వీరబ్రహ్మేంద్ర స్వామి పూజా కార్యక్రమాన్ని మంత్రోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య, కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, విశ్వబ్రాహ్మణ కులస్థులు తాటికొండ సదానందం, ఊకంటి మధుకర్, జక్కోజు రమేష్, నర్సింగ్, కృష్ణమాచారి, కొండపాక ప్రసాద్, కస్తూరి రమేష్ చారి, ఒదెల దేవరాజు, ఊగంటి బ్రహ్మానందం. మూడపల్లి రామ్ గోపాల చారి, వివిధ గ్రామాల దంపతులు, మహిళా భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగం ఫలితంగా సిద్ధించిన తెలంగాణ

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎందరో మహానుభావులు త్యాగం చేయడం వల్లనే తెలంగాణ సిద్ధించిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మంగళవారం రామగుండం కార్పొరేషన్ కార్యా లయం ఆవరణలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దొరల... గడీల పాలన నుంచి సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణను విమోచన చేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం గ్యారెంటీలతోపాటు సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరిం చడంలో సఫలమ య్యామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, నగర కమిషనర్ శ్రీకాంత్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి,



సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు ఎండి.ముస్తాబాద్, బాలరాజ్‌కుమార్ తదితరులున్నారు.

---

# తెలంగాణ ద్రోహి సిఎం రేవంత్ రెడ్డి

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోమని, రాష్ట్ర రాజధానిలో సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సి ఉండగా, రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి, కల్వచర్ల కృష్ణవేణి, గాదం విజయ, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్, అచ్చు వేణు, నారాయణదాసు మారుతి, సింహాచలం



రత్నాకర్, చల్లగురుగుల మొగిలి, పిల్లి రమేష్, జాహిద్ పాషా, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

---

# అనవసరపు విమర్శలు మానుకోవాలి...లేకుంటే కార్మికులే బుద్ధి చెబుతారు

గోదావరిఖని, ప్రభాతవార్త.



హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసిపై అనవసరపు విమర్శలు మానుకోవాలని, లేకుంటే కార్మికులే తగిన బుద్ధి చెబుతారని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి వైవి.రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామిలు హెచ్చరించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అక్టోబర్‌లో జరుగనున్న స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. వరద బాధితులకు సహాయంలో రాజకీయాలు అవసరం లేదని అన్నారు. గతంలో ఉన్న విధానాన్ని యాజమాన్యం అమలు చేయాలని, కాకుంటే కార్మికులకు చెప్పి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఏ విషయంలో కూడా గతంలో వలే ఏక పక్ష నిర్ణయాలు తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. క్వార్టర్ల జనరల్ కౌన్సెలింగ్ ప్రక్రియ కోర్టు పరిధిలో ఉన్నందున ఆలస్యమవుతుందని, అది కూడా త్వరలోనే పరిష్కారం అయ్యే విధంగా ఎఐటియుసి యాజమాన్యంతో మాట్లాడి కృషి చేస్తుందని తెలిపారు. దీపావళి బోనస్ ఈ నెల చివరల్లో కోల్‌కత్తాలో జరిగే సమావేశంలో లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఆరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, జూపాక రాంచందర్, ఎస్.వెంకట్ రెడ్డి, ఎంఎ.గౌస్, ఎం.చక్రపాణి, దొంగ సాయన్న, ఎజ్జ రాజయ్య తదితరులున్నారు.

---

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తూ గోదావరిఖని తిరుమల నగర్‌లో బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా సభ్యత్వ ఇన్‌ఛార్జి క్యాతం వెంకట రమణ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాక్షస పాలన నుంచి తెలంగాణకు విమోచన లభించి స్వాతంత్ర విపణిలో జయకేతనం ఎగురవేసిన రోజు ఈరోజుని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, కుంబాలగ ఓపాల్, ఐలయ్య, పెద్దపల్లి ప్రవీణ్, జనగామ సాగర్, సుతారి రమేష్, బాబు, డాక్టర్ రవి, నంబయ్య, దాసరి ఉష, గట్టయ్య, అశోక్ తదితరులున్నారు.

గోదావరిఖని ఎన్టీఆర్ నగర్‌లో సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ మాతంగి రేణుక ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. బిజెపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, నాయకులు కొమ్ము శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్, అడ్డూరి రాజేష్, మంద శ్రీనివాస్, నాయకులు కుమ్మరి మల్లేష్, చెల్పూరి సత్యనారాయణ, వడ్డెపల్లి సదానందం తదితరులున్నారు.

---

# సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

గోదావరిఖని, ప్రభాతవార్త.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటిస్తూ గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు ఈ.నరేష్ అధ్యక్షతన నిరసన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రను మరిచిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అమరవీరుల త్యాగాలను పోరాటాలను పక్కదోవ పట్టిస్తూ, విలీనమని, విమోచనమని, పాలకులు వక్రీకరిస్తున్నారని అన్నారు. నాయకులు ఐ.కృష్ణ, బి.అశోక్, శంకర్, మల్లేష్, మెరుగు చంద్రయ్య, ఎం.దుర్గయ్య, ఎం.కొమురయ్య, కె.మొగిలి, పైడిపల్లి రమేష్, ఎస్.తిరుపతి, ఎల్లయ్య, ఎడ్ల రవి కుమార్, తిప్పని రాంకీ, కె.ధర్మేందర్, డి.రాజేశం, నారాయణ, రాయలింగు, ప్రేమ్‌కుమార్, కాంపల్లి మల్లేశం తదితరులున్నారు.

---

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త.



మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు హర్కార వేణుగోపాల్, మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర మినిమమ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌కు ఘన స్వాగతం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన జెండా కార్యక్రమం సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌ఛార్జిగా పాల్గొనేందుకు వెళ్తున్న క్రమంలో గోదావరిఖని ఇల్లందు విశ్రాంతి భవనంలో విడిది తీసుకున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్‌కు రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛ అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ ముదిరాజ్‌కు రాష్ట్ర నాయకులు పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, బల్ల సత్తయ్య ముదిరాజ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రామగుండం మహిళా అధ్యక్షురాలు గొలుసు జ్యోతి, నాయకులు చిట్టవేని వేణు, తిప్పారవేని స్వరూప, గొలుసు నాగరాజు, గొలుసు సుమంత్, నేదునూరి వెంకట రమణ, స్వరూప, తిప్పారవేని నవ్య తదితరులున్నారు.

## ఎన్‌సిపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ వల్లాభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించకుండా, ప్రజా పాలన దినోత్సవంగా జరపడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని, చరిత్రను వక్రీకరించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకె రాజు, చెన్నూరి నాగరాజు, గుళ్లపల్లి రాజ్‌కుమార్, నాగుల శివ కుమార్, మొలుగూరి మహేష్, వెంగళ బలరాం రెడ్డి, మోడం సదానందం గౌడ్, గంజి భాస్కర్, సిద్ధం శ్రీధర్, అనుముల్ల రాంరెడ్డి, కన్నూరి రాకేష్ తదితరులున్నారు.

# మానకొండూర్‌లో వైభవంగా నిమజ్జనం



రెండోరోజు ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ చెరువులో గణేష్ నిమజ్జనం మంగళవారం మధ్యాహ్నం వరకు ఎలాంటి అవాంఛనియ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ముగియడంతో అధికారులు ప్రజాప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం జరిగే నిమజ్జనం ఏర్పాట్లకు కరీంనగర్ మున్సిపల్, మానకొండూర్ గ్రామపంచాయతీ, పోలీస్‌శాఖ, విద్యుత్‌శాఖ, రెవెన్యూ, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేపట్టారు. మానకొండూర్ చెరువులోకి సోమవారం సాయంత్రం నుండి కరీంనగర్, మానకొండూర్, తిమ్మాపూర్ మండలం నుండి 725విగ్రాహాలు శోభయాత్రగా తరలివచ్చాయి. మానకొండూర్ చెరువుకట్టవద్ద మూడు క్రేన్లను ఏర్పాటు చేసి నిమజ్జనం చేశారు. సోమవారం



సాయంత్రం చిన్నచిన్న విగ్రహాలతో నిమజ్జనం ప్రారంభం కాగా అర్ధరాత్రి నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు కరీంనగర్ నుండి భారీ విగ్రహాలు తరలివచ్చి ప్రధాన రహదారిపూ విగ్రహాలు బారులు తీరాయి. మధ్యాహ్నం 12గంటల వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో ప్రజాప్రతినిధులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గణేష్ నిమజ్జనంలో పోలీస్‌శాఖ వారు ఈఏడాది కూడా వివిధ శాఖల కంటే పోలీస్‌శాఖ వారు మరింత సేవలందించారు. అందులో భక్తులు తెలిపారు. మానకొండూర్‌లో గణేష్ నిమజ్జనానికి సహకరించిన భక్తులకు ప్రజలకు మండల శాఖ అధికారులు తహసీల్దార్ రాజేశ్వరి, సీఐ స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# " గల్ఫ్" కార్మిక కుటుంబాలకు సర్కార్ బాసట..

**మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న తెలంగాణ కార్మికులు,ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కోన్నారు.ఈ మేరకు సాధారణ పరిపాలన విభాగం(ఎన్ ఆర్ఐ)ఈ నెల 16 న ఉత్తర్వులు (జీఓఎంఎస్ నెం205) జారీ చేసిందని ఆయన తెలిపారు. బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఒమన్,ఖతార్,సౌదీ అరేబియా,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి గల్ఫ్ దేశాల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక మంది కార్మికులుపని చేస్తున్నారని ఆయన తెలిపారు.చాలా యేళ్ళుగా గల్ఫ్ దేశాల్లోనే పని చేస్తున్న కార్మికులు పని ప్రదేశాల్లో జరిగే ప్రమాదాల వల్లనో,అనారోగ్య కారణాల వల్లనో కొందరు మృత్యువాత పడుతున్నారని,అలాంటి భాదిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగాఆదుకోవాలనే ఉద్దేశ్యంతో 5లక్షలరూపాయాల ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు నిర్ణయించిదని ఆయన వివరించారు.గ గల్ఫ్‌లో మరణించిన కార్మికుని వారసునికి లేదా కుటుంబ సభ్యులకు ఈ ఎక్స్‌గ్రేషియాను చెల్లిస్తారని, 07-12-2023 నుంచి రూ.5లక్షలు పొందేందుకు అర్హులని ఆయన పేర్కోన్నారు.గల్ఫ్ కార్మికుల సమస్యలు,సంక్షేమాన్ని అద్యయనం చేయడానికి ఒక సలహా కమిటి నియమిస్తున్నదని,గల్ఫ్ దేశాల్లో మన కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలు,వలసలు,సంక్షమంవంటి పలు అంశాలను ఈ కమిటి అద్యయనం చేస్తుందని ఎమ్మెల్యే డాక్టరన కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అంతేకాకుండా గల్ఫ్ కార్మికుల కుటుంబాల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రస్తుతం ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణీ కౌంటర్ల వద్ద ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి కార్యాలయం ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ ప్రభుత్వ విదాన సంస్థల్లో ప్రవేశాల కోసం గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాదాన్యత ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ప్రాతిపదికన ప్రవేశం కల్పిస్తారని,ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలు, సాధారణ పరిపాలప,ప్రణాళిక విభాగం రెసిడెన్షియల్ కార్యక్రమాన్ని అమలు చేసే విభాగాలు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు,

# జాతీయ జెండాను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

ప్రజపాలన దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం వద్ద మంగళవారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ జాతీయ జెండాను అవిష్కరించారు.అనంతరం జెండా వందనం జాతీయ గీతం అలపించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ....**ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను మంగళశారం జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్, సిఐలు కృష్ణ, మొగిలి, ఆర్ఐలు యాదగిరి, రమేష్, ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

**-మున్సిపల్ కార్యాలయంలో** ప్రజాపాలన దినోత్సవంలో సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జాపసహత్ అలీబెగ్,కౌన్సిలర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.....**ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ జాతీయ జెండాను అవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.ప్రజపాలను దినోత్సవం గా సెప్టెంబర్ 17ను జరుపుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రంలో జాతీయ జెండా అవిష్కరించి ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతందని అన్నారు.ప్రజ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చోప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్,సూర దేవరాజు,అకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్యా, లక్ష్మినారయణ,మడుపు శ్రీదేవి,నాయకులు తదితరులు పాల్గొనారు.

**- ఎమెల్మే క్యాంప్‌కార్యాలయంలో .....**ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అవిష్కరించారు.అనంతంర జాతీయ గీతం అలరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,అన్నరం శ్రీనివాస్,చక్రపాణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

# గడివాడ గణనాథుడి లడ్డు రూ.71,116

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూర్ మండల కేంద్రంలోని గడివాడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డు రూ. 71,116 రూపా యలకు వేలంపాటలో ఈరాళ్ల పద్మమల్లయ్య దంపతులు కైవసం చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుని లడ్డు వేలంపాటలో దక్కడం అదృష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంటప నిర్వాహకులు, గడివాడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మన్నెంపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాభిషేకం..

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**



రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణకు వ్యతిరేకంగా మంగళవారం తిమ్మాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు రావుల రమేష్ ఆద్వర్యంలో మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేశారు.ఈ సందర్బంగా మండల అద్యక్షులు రావుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి సంబందం లేని నాయకుల విగ్రహాన్ని సచివాలయంలో పెట్టడాన్ని తెలంగాణ యావత్ సమాజం వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ సర్కార్ పై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్దిని,పరిపాలనను గాలికి వదిలేసి విగ్రహాలు,విద్వంసాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి ఉల్లెంగుల పద్మా,పొన్నం అనిల్ గౌడ్,సుదగోని సదయ్య గౌడ్,వేణుకుమార్,పాశం అశోక్‌రెడ్డి,సాయిల్ల కొంరయ్య,ఖమ్మం కృష్ణ,కొమ్ము సంపత్,కొయ్యడ మురళి,సంపత్,మధు,శ్రీనివాస్,మల్లేశం,స్వామీ,వంగల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# గణపతి లడ్డూ 20,016

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** మండలంలోని నుస్తులాపూర్ శ్రీ అంజనేయ సహిత భవాని శంకర దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూను మంగళవారం వేలం వేశారు.గత తొమ్మిది రోజులుగా గణేషుడి భక్తి శ్రద్దలతో కొలిచారు. నిమజ్జనం రోజున గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లడ్డూ వేలం పాట నిర్వహించారు.నుస్తులాపూర్ కు చెందిన తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు రూ. 20,016లకు స్వామీ వారి లడ్డూ ప్రసాదాన్ని గెలుచుకున్నారు. నిర్వహకులు వారికి అందించారు.ఈ సందర్బంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అద్యక్షులు,కమిటీ సభ్యులు ఆలయ పురోహితులు కిరణ్ శర్మ,ప్రజా ప్రతినిధులు నాయకులు,యువత తదితరులు పాల్గోన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రోజున తహశీల్దార్ కడార్ల రవికాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతి ఏటా సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని జీవో విడుదల చేసింది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాలు పట్టణ గ్రామీణ స్థానిక సంస్థలోనూ జాతీయ జెండా ఎగురవేయాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఎండపల్లి మండల కార్యాలయంలో ఘనంగా జెండా ఎగురవేయడం జరిగింది.

# ప్రభుత్వ విప్ ను కలిసిన గల్ఫ్ కార్మిక నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సోమవారం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గల్ఫ్ కార్మిక సంఘం నాయకులు మంగళవారం వేములవాడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున గల్ఫ్ దేశాలకు రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున గల్ఫ్ దేశాలకు వలస వెళ్ళే ప్రజలకు ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంతగానో ఉపయోగప డుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులకు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ విప్ ను కలిసిన వారిలో గల్ఫ్ జేఏసి చైర్మన్ గుగ్గిల్ల రవి గౌడ్, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఎన్నారై సెల్ అంతర్జాతీయ అధ్యక్షులు మంద భీమ్ రెడ్డి, గల్ఫ్ ఉద్యమ నాయకులు చెన్నమనేని శ్రీనివాస్ రావు, సిరిసిల్ల జిల్లా గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట ధర్మేందర్, గల్ఫ్ కార్మిక నాయకులు జంగిడి మధు తదితరులు ఉన్నారు.

## బండపల్లిలో ఎనీమియా రక్త పరీక్షలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గర్భిణులకు, బాలింతలకు, కిషోర బాలికలకు, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఎనీమియా రక్త పరీక్షలను మంగళవారం నిర్వహించారు. ఐసిడిఎస్, అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, గసికంటి రేణుక, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, ఎఎన్ఎం వజ్ర, ఆశా కార్యకర్తలు వసంత, రమణ, సిఎ అనురాధ తదితరులున్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలోల ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఓ నటరాజ్, మూడపల్లి రైతు వేదికలో ఏవో దురర్రాజు, కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాగా బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలు ఎగురవేశారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా జరిగాయి. బిజెపి పట్టణ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా స్వతంత్ర వేడుకలను జరుపుకుంటే తెలంగాణలో నిజాం పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం జరపకుండా ప్రజా పాలన పేరుతో నాటకాలు ఆడుతుందని ఎద్దేవ చేశారు. గత ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవం జరపకోవడం బాధాకరమని అన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, నాయకులు హనుమాన్లు, గుడిసె మనోజ్, రాజశేఖర్, రాహుల్, రమేష్, శ్రీకాంత్ తదితరులున్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**- నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర సచివాలయం ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానపరిచే విధంగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు, నాయకులు ఈర్లపల్లి రాజు, బత్తుల కమలాకర్, బైరగోని రమేష్, కర్ణాకర్, పెగ్గర్ల రమేష్, ఏనుగుల శ్రీనివాస్, గట్టు లక్ష్మినారాయణ, మరాటి మల్లిక్, ఏనుగుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా విశ్వ కర్మ జయంతి వేడుకలు

**- పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది**

వేములవాడ, ప్రభాతవార్త.

విశ్వ కర్మ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలోని భగవంత్ రావు



నగర్‌లో పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా విశ్వ కర్మ చిత్ర పటానికి పూలమాల అలంకరించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ విప్ విశ్వ కర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని మోడీ పేర రాజన్నకు ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఆయన పేరు మీద బిజెపి పట్టణ అధ్యక్షుడు, వేములవాడ 20వ వార్డు కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కోడె మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రధాని నరేంద్ర మోడీ పేరుపై ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశ మరింత పురోభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు వేడుకున్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పిన్నింటి హనుమన్లు, బిల్ల కృష్ణ, రమేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.

# వేములవాడ వార్త

## ఘనంగా అనంత చతుర్ధి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



అనంత చతుర్ధి సందర్భంగా వేములవాడ పట్టణ పరిసర ప్రాంతమైన లింగంపల్లి గ్రామంలో స్వయంభు అనంత పద్మనాభస్వామి అతి పురాతనమైన దేవాలయానికి మొక్కులు చెల్లించుకోవడానికి, దర్శించు కోవడానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి జనం తండోపతండాలుగా వచ్చారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే అనంత చతుర్ధశి ప్రత్యేక పర్వదినమైన ఈ రోజు అనంత కోటి వత్తులు వెలిగించుకుంటే అంతా మంచే జరుగుతుందని, అచంచల విశ్వాసమని, చాలా మంది స్థానిక పూజారి తో సంకల్పం చేయించుకోని వత్తులు వెలిగించుకోవడం విశేషం. స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు వచ్చిన భక్తులందరికి అల్పాహారం అందించారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ వేములవాడ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశానికి వర్తకం కోసం వచ్చిన ఆంగ్లేయుల నుండి దేశానికి 1947 లో స్వాతంత్యం వస్తే రజాకార్ల పాలనలో ఉన్నటువంటి తెలంగాణ, మహారాష్ట్రలోని కొంత భాగం, కర్ణాటకలోని కొంత భాగంకు స్వాతంత్ర్యం రాలేదని పేర్కొన్నారు. కానీ ఉక్కు మనిషి, దేశ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకోని సంస్థానాలను అన్నింటిని ఏకం చేసి తెలంగాణ ప్రజలను రజాకార్ల పాలన నుండి సెప్టెంబర్ 17, 1948 విమోచనం కలిగించిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, పినింటి హనుమన్లు, గుడిసె మనోజ్, జవ్వాజి రాజశేఖర్, సగ్గు రాహుల్, రమేష్, శ్రీకాంత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బింగి మహేష్, మున్సిపల్ కౌన్సెల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే నిర్ణయంతో మున్సిపల్ అభివృద్ధి పనులకు ఆటంకం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన టియుఎఫ్ఐడిసి 25 కోట్ల నిధుల పనులను సకాలంలో పూర్తి చేయించడంలో స్థానిక ఎమ్మెల్యే నిర్ణయంతో జాప్యం జరిగినట్లు బిఆర్ఎస్ కౌన్సెలర్లు, నాయకులు ఉప్పు రాజ్‌కుమార్, సయ్యద్ మొబినోద్దీన్, పెంచాల శ్రీధర్, బెక్కం ప్రశాంత్‌లు ఆరోపించారు. స్థానిక ఎంబి గార్డెన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చొరవతో గత మున్సిపల్ శాఖ మంత్రి కెసిఆర్ పెద్దపల్లి పట్టణానికి 25 కోట్ల నిధులను మంజూరు చేశారని అన్నారు. వాటితో వార్డుల్లో వివిధ మౌళిక వసతుల కల్పనకు మున్సిపల్ పాలక వర్గ తీర్మాణంతో నిర్ణయించి టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేశారని తెలిపారు. చాలా వరకు అగ్రిమెంట్లు కూడా పూర్తి కావడం జరిగిందని, ఈ పనులను మొదలు పెట్టడానికి కెటిఆర్‌తో శంకస్థాపనను కూడా పూర్తి చేశారని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ వచ్చి ప్రభుత్వం మారడంతో ఆ పనులను మోడిఫికేషన్ పేరుతో పాలక వర్గానికి ఎలాంటి సమాచారం లేకుండా చాలా పనులను మార్పు చేయడం, రద్దు చేయడం, వారికి అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో కేటాయించి తిరిగి టెండర్ ప్రక్రియను నిర్వహించారని తెలిపారు. దీంతో ఇప్పటికీ ఈ పనులు మొదలు కాలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని గృహ నిర్భందం చేసి, బిఆర్ఎస్ నుంచి మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీని గృహ నిర్బంధం చేయకపోవడం వలన పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగిందని, ఇదిపూర్తి కాంగ్రెస్ వారు చేస్తున్న దాడి మాత్రమేనని అన్నారు. ఇటువంటి దాడులకు బిఆర్ఎస్ భయపడదని, ఈ దాడిని బిఆర్ఎస్ పట్టణ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో కౌన్సెలర్లు ఈరబోయిన శ్రీనివాస్, పూదరి చంద్రశేఖర్, నాంసాని సురేష్ బాబు, రేవెల్లి స్వామి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఫహీం, చంద్రమౌళి, టిఆర్ఎస్ నాయకులు ఖదీర్ ఖాన్, వునుకొండ సునీల్, వడ్డెపల్లి తిరుపతి, వెన్నం రవీందర్, నెత్తిట్ల సతీష్ యాదవ్, వైద శ్రీనివాస్, గొట్టే ముక్కుల శ్రీనివాస్, సంటి శ్రీనివాస్, ఖాదర్, మాదారపు వేణుగోపాల్ రావు, కమటం శ్రీధర్ తదితరులున్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో ముత్తారం గ్రామ విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విశ్వ కర్మ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ కమిటీ సభ్యులు బసవత్తుల రమేష్ చారి, అలువోజు రవీందర్ చారి, అలువోజు మహేందర్ చారి, అలువోజు సుధాకర్ చారి, రామగిరి సంతోషం చారి, కాశివొజ్జుల శ్రీనివాస్, కాశివొజ్జుల తిరుపతి, కాశివొజ్జుల మల్లయ్య, అలువోజు సంపత్, రాజు, వెంకటేష్, శ్రీనివాస్, పలువురు విశ్వ బ్రహ్మణ కమిటీ సభ్యులున్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఎంపిడిఓ ఎం.సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది ఉన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం, పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హాజరై ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతీ ఒక్కరూ ఇంటిని ఏ విధంగానైతే శుభ్రంగా ఉంచుకుంటారో అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యేక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎన్జీవో భవన్‌లో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల టిఎన్జీవో జిల్లా శాఖ కార్యాలయంలో మంగళవారం టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ అధ్యక్షతన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్‌రెడ్డిలు తెలంగాణ పోరాట యోధులను స్మరించుకొని జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవీంధర్, రాజేంధర్, రవికుమార్, మదుకర్, రాజేశం, అరుణ, సీనియర్ సిటిజెన్స్ సంఘం నాయకులు విశ్వనాథం, ప్రకాష్, యాకూబ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేలంలో లడ్డూను గెలుచుకున్న కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడ ముత్యాల పోచమ్మ గుడి ఆవరణలో ప్రజ్ఞ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వినాయకున్ని ఏర్పాటు చేయగా వినాయకుడితో పాటు లడ్డును సైతం ప్రతిష్టించారు. కాగా మంగళవారం వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డును వేలం వేయగా 34వ వార్డుకు చెందిన కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు 31 వేల రూపాయలకు లడ్డును వేలం పాడి గెలుచుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఆయనకు లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా పిట్ట ధర్మరాజును లెక్చరర్స్ క అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జంగిలి మల్లికార్జున్, మాసం రమేష్, పుప్పాల రాజేంధర్, జంగిలి మహేష్, పుప్పాల గంగాధర్, పిట్ట రాజన్న, పుప్పాల రాజేష్, వొడ్నాల మహేష్, పిట్ట చిన్న, చిట్ల రవి, పిట్ట రాజేష్, భారతపు మదు, కొక్కు రవి, కొక్కు గంగాధర్, సంఘ సభ్యులు తదితరులు అభినందించారు.

## క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు ప్రధానం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని కోరారు. క్రీడలలో రాణించిన విద్యార్థులకు తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. గెలుపొందిన పలువురి విద్యార్థులకు బహుమతులు అందచేశారు. హమీద్, పర్శ హన్మాండ్లు స్వంత ఖర్చులతో క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారాం, కాంగ్రెస్ నాయకులు మూల రాంచంద్రారెడ్డి, గౌరి శంకర్, దేశెట్టి రాజశేఖర్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నగర్‌ను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి కెసిఆర్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మండేపల్లి గ్రామస్తులు ఎంపిఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మండేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయాన్ని విలీనం చేయడానికి ఒప్పుకోమని అన్నారు. తమ ఊరికి చెందిన స్థలాలు డబుల్ బెడ్ రూం ఇండ్ల కొరకు, ఇతర అవసరాలకు 344 ఎకరాలను సేకరించారని తెలిపారు. మండేపల్లి గ్రామ పంచాయతీలో విలీనం చేయకుండా నిలుపుదల చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుస్స లింగం, కిష్టారెడ్డి, గ్రామస్తులున్నారు.

## ఘనంగా పజాపాలన దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్‌లో మంగళవారం నాలుగు సింహాల ప్రధాన కూడలి వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నిత్య జనగణమన నిర్వాహకుల ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూడలి వద్ద నిత్య జనగణమన నిర్వాహకులు బండారి సంజీవ్ చర్లపల్లి మల్లేశం, పరమల మల్లేశం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను యైటింక్లయిన్ కాలనీలోని కత్తుల కొమురయ్య భవన్‌లో పెద్దపల్లి జిల్లా కౌన్సెల్ సభ్యులు ఎల్.ప్రకాష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కౌన్సెల్ సభ్యులు, కమాన్‌పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం హాజరై మాట్లాడారు. కొన్ని రాజకీయ పార్టీలు స్వలాభాల కోసం తెలంగాణ విమోచనమని, తెలంగాణ విలీనమని, తెలంగాణ విద్రోహమని, ప్రజా పాలన అని రకరకాల పేర్లతో చేసినటువంటి పోరాటాన్ని తగ్గించేటువంటి ప్రయత్నంలో భాగంగా చేపడుతున్నారని, తెలంగాణ ప్రజలు దీన్ని గమనించాలన్నారు. బుర్ర తిరుపతి, జిగురు రవీందర్, అన్నా రావు, శ్యాంసన్, సాంబ శివ రావు, శంకర్, బొంత రాజు, సంపత్, మహేందర్, పోషం, రాజ్‌కుమార్, వెంకటేష్, రాజేంద్ర ప్రసాద్, ఆంజనేయులు తదితరులున్నారు.

## ఘనంగా ప్రజాపాలన వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలో ప్రజాపాలన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాచరిక వ్యవస్థకు స్వస్తి చెప్పిన రోజు సెప్టెంబర్ 17 జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలు పిడికిలి అని అన్నారు.అంతకుముందు అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆర్.శేఖర్,ఎంపిడివో వేముల విజయలక్ష్మి, ఎపియం చంద్రకళ,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గోళ్ల తిరుపతి,డైరెక్టర్లు జూపాక ప్రవీణ్,పోలోజు శ్రీనివాస్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పరిరక్ష దినం కరపత్రం ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం రూపొందించిన అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినం కరపత్రాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తవుటు రాంచంద్రం మాటా డుతూ సూర్యుని నుండి వెలుబడే అతి నీల లోహిత కిరణాల బారి నుండి జీవకోటిని ఒక గొడుగు లాగా కాపాడే ఓజోన్ పొరకు రంధ్రాలు పడుతున్నాయని ఏసీ,ఫ్రిడ్జ్,లాంటి ఎలక్ట్రానిక్ పరికరాల నుండి వెలుబడే ప్రియాన్ వాయువులు,మోటారు వాహనాలు, రాకెట్స్,యుద్ధ విమానాలు,కొన్ని కార్మాగారాల నుండి వెలుబడే సిఎఫ్‌సి క్లోరో ఫ్లోరో కార్బన్స్ ఓజోన్ పొరను దెబ్బ తీస్తున్నాయని,అలవాటు పడిన పరికరాల వాడకం ఎలాగు ఆపలేము.అయితే కేవలం చెట్లను పెంచడం ద్వారా ఓజోన్ రంధ్రాలు పూడ్చవచ్చని పరిశోధనలు తెలుపుతున్నాయని అన్నారు.

## ఘనంగా గణేశుడి నిమజ్జనోత్సవం

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమం వైభంగా నిర్వహించారు.ఉదయం వేళలో ఆయా మండపాలలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం వేళలో భక్తులకు అన్నదానం కార్యక్రమం చేయగా,సాయంత్రం వరకు ఊరేగింపు కోసం ఏర్పాట్లు చేపట్టారు.తదుపరి వివిధ వాహనాల్లో గణనాథులను ఆసీనులను చేసి శోభాయాత్ర నిర్వహించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నంది విగ్రహం వద్ద స్వాగత వేదికను ఏర్పాటు చేయగా,స్థానిక విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇసుక స్థంభం వద్ద స్వాగత వేదికను ఏర్పాటు చేశారు.మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గణనాథులకు స్వాగతం పలికారు.అలాగే గణపతి నిమజ్జనం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.గణేష్ భక్తమండలి సభ్యులు శోభాయాత్ర నిర్వహించి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.గోదావరి తీరం వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.అర్ధరాత్రి దాటినప్పటికీ భక్తమండలి సభ్యులు నృత్యాలు చేస్తూ ఉత్సాహంతో నిమజ్జనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

### - ఎస్ఐ అశోక్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల సందర్భంగా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ జి. అశోక్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం పాడారు. వివిధ గ్రామాలలో వినాయక మండపాల వద్ద 9 రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులు ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం వేడుకలు ముగిశాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగలేదని ఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపారు. నిమజ్జనానికి సహకరించిన వివిధ గ్రామాల ప్రజలకు, వినాయక మండపాల నిర్వాహకులకు, నాయకులకు, యువకులకు అభినందనలు తెలుపుతూ అదే విధంగా మంగళవారం కొలనూర్ గ్రామంలో మూడు వినాయకులు, అలాగే హరిపురం గ్రామంలో ఒక వినాయకుడిని మంగళవారం నిమజ్జనం చేస్తారని, ఆ వినాయకుల నిమజ్జనం కార్యక్రమానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి. యాకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో జి. తిరుపతి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో బి భాస్కర్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎండి. షాహబాజ్ ఖాన్, వివిధ ప్రభుత్వ కార్యాలయంలో వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాలు ఎగురవేసి జాతీయ గీతం పాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనిల్, ఎంపివో, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వం మూలకారకుడు విశ్వకర్మనే

ఎలిగేడు,ప్రభాతవార్త :



విశ్వమంతా విశ్వ భగవానుని మేధస్సు తో నడుస్తుందని మండల విశ్వకర్మ నాయకులు అన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మతోనే సృష్టి ఉద్భవించిందని విశ్వకర్మ జయంతిని కులాలకతీతంగా మతాలకతీతంగా అన్ని వర్గాలు జరుపుకోవాలన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని సుల్తాన్‌పూర్ గ్రామంలో విశ్వకర్మ యజ్ఞం నిర్వహించారు. పెద్ద ఎత్తున దంపతులు పాల్గొని విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సురేందర్,తాటికొండ అనిల్,సత్యనారాయణ,కృష్ణచారి,కనకచారి,నందచారి,అనిల్,వీరయ్యచారి,తిరుపతిచారి,దయానందచారి,నరేందర్‌చారి,అనిల్,కోటగిరి మురళి,బాపు, మధు,లక్ష్మీనారాయణలతో పాటు అన్ని గ్రామాల్లో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం రోజున భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన దిన వేడుకల్ని బిజెపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కంకణాల జ్యోతిబస్,మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్‌గౌడ్‌లు గ్రామంలోని వృద్ధులకు అరటి పళ్ళ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన నాయకత్వం లో భారత్ అభివృద్ధిలో మరింత దూసుకుపోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంకెండ్ల నర్సయ్య, ఓడ్నాల శేఖర్,బొజ్జ వెంకటేశం,బిళ్ళ రాజు,చిప్ప వెంకటేష్,పెనరు స్వామి,గ్రామస్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ బ్లూ బాయ్స్ ఆధ్వర్యంలో అన్నదానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని కొత్తవాడ బ్లూ బాయ్స్ గణేష్ మండప నిర్వాహకులు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.బ్లూబాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపంలో అత్యంత భక్తిశ్రద్ధలతో గత 9 రోజులుగా గణనాథునికి పూజలు వివిధ రకాల అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.గణనాథున్ని గంగమ్మ ఒడిలోకి సాగనంపేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.చివరి రోజైన మంగళవారం గణేష్ మంటప నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాంసానిపల్లిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ యూత్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామంలో సమావేశం జరిగింది. నాంసానిపల్లి గ్రామ అంబేద్కర్ యూత్ అండ్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లాల రామ్ నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, కురుమపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నూరు విగ్రహాల ప్రధాత కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ ఐర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్, సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాలక్రిష్ణయ్య, జిల్లా కో కన్వీనర్ సంకెనపల్లి లక్ష్మయ్యలు పాల్గొన్నారు. నూరు అంబేద్కర్ విగ్రహాల ప్రతిష్ఠాపనే ధ్యేయంగా అంకిత భావంతో పని చేస్తున్న ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సేవలను పలువురు ఈ సందర్భంగా ప్రశంసించారు.

## ముగిసిన విశ్వకర్మ జయంతోత్సవాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు లక్ష్మీపూర్ గ్రామాలలో గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతోత్సవాలు 5 రోజుల పాటు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం సంఘ భవనం ఆవరణలో పతాకవిష్కరణ చేశారు.అనంతరం పూజారులు కట్ట సత్యనారాయణ ఎదులాపురం భాస్కర్,తిరుపతి చారిలు వేద మంత్రోచారణలతో చెక్కతో తయారు చేసి ప్రతిష్టించిన విశ్వకర్మ విగ్రహానికి పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు యజ్ఞం చేశారు.విగ్రహంతో గ్రామంలోని వీదులగుండా మహిళలు,యువతుల కోలాటాలు నృత్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు.భక్తులకు సజ్జనపు రాములు దర్మక్క పులిహోర ప్రసాదం అందించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీకోటి భూమయ్య,ప్రధాన కార్యదర్శి ఎదులాపురం లక్ష్మణచారి,చింతల సత్యనారాయణ,పోలుకల రాజగణేష్,తుమ్మనపెల్లి వెంకటస్వామి,యూత్ అధ్యక్షులు దేవరకొండ కర్ణాకర్ తాడూరి వంశీకృష్ణ,రాగి ప్రసాద్,మారుపాక రాజన్న, నిరంజన్,గోపికృష్ణ,సజ్జనపు శ్రీనివాస్,తాడూరి సత్యనారాయణ,కొత్తపల్లి సత్తయ్య,కిషన్,తిరుపతి,తిప్పర్తి లక్ష్మిపతి,మ్యాడవరం నాగభూషణం, గంగారాం,బ్రహ్మయ్య,ఎదులాపురం రాజేశం,రాజు ఉప్పుల బ్రహ్మయ్య,గ్రామ ప్రజలు,మహంకాళి చంద్రశేఖర్,ఎండి కాజామియా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజాస్వామ్య దిశగా ప్రజా పాలన





## - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద
## - జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యం దిశగా హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజున మనం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంగళవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని వినిపించారు. ఆర్థిక క్రమశిక్షనను పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ కేర్ పాలసీ రూపొందిస్తుందని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని బలోపేతం చేసిందని, జిల్లాలోని యువతకు ఉపాధి లభించే విధంగా వివిధ కోర్సులలో అవసరమైన శిక్షన అందించేందుకు ఎంపిడిఓ ప్రాంగణంలో ఆధునిక టాస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, యువత డ్రగ్స్, గంజాయి వంటి వాటికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీన్ని నివారించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర మహిళ్యా కమిషన్ చైర్ పర్సన్ మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతన, ఆర్డీఓ బి.గంగయ్య, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

# గణేష్ నిమజ్జనం ఇదేనా..?

### - నీటిలో మునగని విగ్రహాలు - నిండుకుండలా మానకొండూర్ చెరువు
### అధికారుల నిర్లక్ష్యం... భక్తుల ఆగ్రహం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల కేంద్రంలోని చెరువులో గణేష్ నిమజ్జనం చేసిన వినాయక విగ్రహాలు నీటిలో మునగకుంబా ఒడ్డునే విగ్రహాలను వేసి అధికారులు నిమజ్జనాన్ని తూ..తూ మంత్రంగా నిర్వహించారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మానకొండూర్ గ్రామచెరువు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండి నిండుకుండలా తలపిస్తుంది. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు భక్తి శ్రద్ధలతో విశేష పూజలు అందుకున్న గణనాథుని విగ్రహాలు చెరువులో నీట మునగకపోవడంతో అధికారుల పనితీరుపై భక్తులు మండిపడుతున్నారు. గణేష్ నిమజ్జనం అంటే ఇదేనా..? ఇలాగేనా చేయడం అంటూ భక్తులు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మానకొండూర్ చెరువు కట్టవద్ధ గణనాథుల నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు చేపట్టామని, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి, సీపీ అభిషేక్‌మహంతి ఆదేశాలను అధికారులు భేఖాతరుగా చేపట్టారని భక్తులు ఆరోపిస్తున్నారు. స్వయంగా మానకొండూర్ చెరువును పరిశీలించి నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులను ఆదేశించినప్పటికీ తగు చర్యలు చెప్పకపోవడం బాధాకరమి భక్తులు అసహనం వ్యక్తం చేశారు. గత ఏడాది చెరువులో నీటి కొరత ఉన్నప్పటికీ మునగని విగ్రహాలపై అగ్నిమాపక సిబ్బందిచే నీటిని చల్లించారు. నిమజ్జనంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత శాఖ సిబ్బందిపై జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# గ్రామం పరిశుభ్రత అందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** 17 నుండి వచ్చే నెల 2 వరకు జరుగుతున్న స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరాయ్యరు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీవజాతికి ఎంతో హానికరమైన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని, ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలో ఎన్ని మొక్కలు నాటుతున్నారని జిల్లా పంచాయతీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, బాధ్యులు రమేష్, వేణు, గ్రామ కార్యదర్శి తార పాల్గొన్నారు.



## పెద్దపల్లిలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఏటా సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉఉత్తర్వులు జారీ చేసిందని, 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి తెలంగాణలో ప్రజా స్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## రామగుండం జనరల్ ఆసుపత్రి, మెడికల్ కాలేజీలో కాంట్రాక్ట్ పద్ధతిలో 23 మంది వైద్యులు విధుల్లో చేరిక



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం జనరల్ ఆసుపత్రి, సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో 23 మంది వైద్యులు విధుల్లో చేరడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 16 నుంచి 30 వరకు సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నిర్వహించిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలో మొత్తం 36 మంది అభ్యర్థులు ఎంపిక కాగా, 23 మంది అభ్యర్థులు విధుల్లో చేరడం జరిగిందని, 1 అసోసియేట్ ప్రొఫెసర్, 11 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 4 సీనియర్ రెసిడెంట్, 7 మంది ట్యూటర్, డ్యూటీ మెడికల్ అధికారులు విధుల్లో చేరారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** ప్రజా పాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజా పాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి సురేంద్ర, ఆర్ఐ దామోదర్, ఆర్ఎస్ఐ శ్రావణి, వెంకట్, సిపిఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమరవీరులకు పూలతో అంజలి ఘటించి నివాళులు అర్పించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సూడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మంత్రితో పాటు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, మున్సిపల్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీ రఘుచందర్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్, రామకృష్ణ, వేణు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ దుర్గారాణి డాక్టర్ పట్టాను రద్దు చేయాలి

**- దళిత లేబర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొంకూరి కైలాసం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పేషంట్ల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న జిల్లా కేంద్రంలోని జూకోటియా పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సాయి నర్సింగ్‌హోం డాక్టర్ దుర్గారాణి డాక్టర్ పట్టాను రద్దు చేయాలని దళిత లేబర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. డాక్టర్ చేసిన మోసాలు, పేషంట్ల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ ఎదురించిన వారిపై దాడి చేస్తూ వాళ్లపై కేసులు కూడా పెట్టడం జరిగిందని, చిన్న చిన్న మోసాలు చాలవంటూ పేద వారికి తెలంగాణ ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న సహాయంలో కూడా అక్రమ బిల్లులు పెట్టి బిల్లుల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. దుర్గారాణి చేసిన అక్రమాలు అరికట్టాలంటే గవర్నమెంట్ నుంచి ఫీజుల రూపంలో వసూలు చేసిన డబ్బులన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పచెప్పి, ఆమెకు ఉన్న డాక్టర్ పట్టాను రద్దు చేయాలని, లేపి పక్షంలో ఆసుపత్రి సీజ్ చేసే వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల నరేష్, ప్రధాన కార్యదర్శి కండే కరుణాకర్ తదితరులున్నారు.

## జర్నలిస్ట్ హెల్త్ కమిటి సభ్యుడిగా దండు సంతోష్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం అనుబంధ కమిటీ రాష్ట్ర జర్నలిస్ట్ హెల్త్ కమిటి సభ్యునిగా రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడిగా దండి సంతోష్‌కుమార్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ దండి సంతోష్ కుమార్ నియమించారు. సోమవారం హైదరాబాద్‌లో టియుడబ్ల్యూజెయు రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దండి సంతోష్ కుమార్ కార్యవర్గం సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ హెల్త్ కమిటి సభ్యునిగా ఎంపిక చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు ఆరోగ్య భద్రతపై మేనిఫెస్టోలో ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినందుకు తమ హామిని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు జారి చేసి ప్రభుత్వ కార్పోరేట్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రులు అన్నింటిలో వైద్య సేవలు అందించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## తల్లి తెలంగాణ విగ్రహంకు పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



సిరిసిల్ల పట్టణంలోని తల్లి తెలంగాణ విగ్రహాన్నికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాఫ్స్కాబ్‌చైర్మన్ కొండూరి రవిందర్ పాలాభిషేకం మంగళవారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజి మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు తెలంగాణ చౌక్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించాల్సిన స్థానంలో రాజీవ్ గాంధి విగ్రహానికి ఆవిష్కరించడం వ్యతిరేకిస్తు తెలంగాణ తల్లి గౌరవిస్తూ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మ్యాన రవి, లత, బొల్లి రామోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ విజయ రఘునందన్ విగ్రహా ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 10వార్డు చిన్న బోనాలలో ఆర్మీ భారత ప్రభుత్వ వీర చక్ర అవార్డు గ్రహీత కెప్టెన్ విజయరఘునందన్ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశం కోసం చిన్నతనం నుండి సేవ చేయాలని కలలు కనేవాడు అని అందులో భాగంగా ఆర్మీలో ఉద్యోగం సాధించి కెప్టెన్ స్థానానికి చేరుకుని 1965లో జరిగిన పాకిస్తాన్ యుద్ధంలో దురదృష్టవశాత్తు భరతమాత ఒడిలో నేరకొరిగి స్వర్గస్తుయ్యారని గుర్తు చేశారు. నేటి యువతకు కెప్టెన్ విజయ రఘునందన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రఘునందన్ 59వ వర్ధంతి సందర్భంగా విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొల్గం నాగరాజు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో భాగంగా రామగిరి మండలం లోని మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ప్రత్యేక అధికారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రాణి, సూపరింటెండెంట్ ఉమేష్, జూనియర్ అసిస్టెంట్ లు షరిఫ్, కవిత, టిఎ సుప్రియ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కార్యాలయాలు, గ్రామ పంచాయతీలలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామా పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మహేందర్, నయాబ్ తహసీల్దార్ రాజశేఖర్, ఆర్ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది సంపత్, నాయకులు మేరుగు శ్రీనివాస్, గంగుల కొమురెల్లి, ఐలేని సాగర్ రావు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యకు వీడ్కోలు

సారంగాపూర్, ప్రభాతవార్త :

సెప్టెంబర్ 7వ తేదిలో ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాలు అనంత చతుర్దశితో ముగుస్తున్నాయి. మంగళవారం చతుర్దశి తిథి నాడు బప్పాకు అంగరంగ వైభవంగా వీడ్కోలు చెప్పారు. గణేశుడి ఆగమనం, నిష్క్రమణ సరైన ఆచారాలతో నిర్వహించారు. మండలంలోని రేచపల్లి, ఆయా గ్రామాల్లో శివసేన యూత్, నందీశ్వర్ యూత్, టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతులను రాత్రి నిమజ్జనం చేశారు.

## సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని బిజెపి ఘనంగా వేడుకలు

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని రాజారాంపల్లిలో సెప్టెంబర్ 17న పురస్కరించుకొని రాజారాంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి అమరవీరుల పోరాటాలు త్యాగాలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రావు హన్మంతరావు, దర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మంచికట్ల రవి, ఉపాధ్యక్షులు గంగాచలం, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కుషనపల్లి హనుమంతు, కార్యదర్శి కొదురుపాక అశోక్, మామిడిపల్లి రమేష్, నాయకులు గాజుల శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుల కేంద్రంలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, పొల్సాని సంపత్ రావు, వేల్పుల రమేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుడ్ల సతీష్, పెర్క సాగర్, శ్రీనివాస్ రెడ్డి, పూదరి హరీష్, హరీష్, గాదాసి సతీష్, గణేష్, కుక్క అంజి తదితరులున్నారు.

## ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేకే నిజాంపై తిరుగు బాటు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేకే నిజాంపై తిరుగు బాటు జరిగిందని బిజెపి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమైక్యత ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని, నైజాం ముస్లిం నవాబు ఆకృత్యాలను సహించి, భరించి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేకే నిజాంపై తుపాకీ ఎక్కువ పెట్టి సాయుధ పోరాటం చేశారని అన్నారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, వేల్పుల రమేష్, గుడ్ల సతీష్, బొడ్డుపల్లి కుమారస్వామి, బొడ్డుపల్లి సంపత్, బొడ్డుపల్లి అంజి, ముంజ రాజేంద్ర ప్రసాద్, పిట్ట వినయ్, మోసంపల్లి శ్రీధర్, గాదాసి సతీష్, పెర్క సాగర్ తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా వేడుకలను సమీకృత కలెక్టరేట్ సమీపంలో గల పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

## ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మంగళవారం కరీంనగర్ పట్టణంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదే విధంగా ధర్మపురి పట్టణంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి పెద్దపల్లి జిల్లా ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని అందించి ఈనెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్ లో జరిగే ఉద్యమకారుల ఘన సన్మానం కి రావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించాలని కోరామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని వెంటనే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. శ్రీధర్ బాబు తో పాటు ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించి క్యాబినెట్ లో చర్చిస్తామని తెలిపినట్లు చెప్పారు. జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కనకం కుమారస్వామి, రాష్ట్ర నాయకులు బత్తుల శంకర్, బింగి రాజు, సందీప్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యవసాయ రైతు మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ఓ వ్యవసాయ రైతు పాము కాటుకు గురవడంతో చనిపోయిన ఘటన మంగళవారం రోజున జరిగింది. స్థానికులు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు పొలవేని శ్రీనివాస్ (48) తన స్వంత వ్యవసాయ పొలానికి నీరు పెట్టడానికి గట్టుపై నుండి నడిచి వెళుతుండగా ప్రమాదవశాత్తు పాము కరవడంతో వెంటనే స్థానికుల సహాయంతో హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సలో భాగంగా గ్లూకోస్ పెట్టినప్పటికి పరిస్థితి మరింత విషమంగా మారడటంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించినప్పటికి ఫలితం లేకపోయిందని, అప్పటికే చనిపోయాడని కరీంనగర్ డాక్టర్లు నిర్ధారించారన్నారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు సంతానంగా ఉన్నారు. పాము కాటుతో అకాల మరణం చెందిన సదరు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ సిగ్గుమాలిన చర్య

చిగురుమామిడి, ప్రభాతవార్త

సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసి చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోగల తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం రోజున పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మొదటగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని శుద్ధి చేసి పాలాభిషేకం అనంతరం మాట్లాడుతూ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం సిగ్గుమాలిన చర్య అని, తెలంగాణ తల్లిని అవమానపరిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యను తెలంగాణ వాదులంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని అక్కడ ఎలా పెడతారని మండిపడ్డారు. వెంటనే చేసిన తప్పును సరిదిద్దుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబారి కొమురయ్య, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, పెసరి రాజేశం, పెనుకుల తిరుపతి, బెజ్జంకి రాంబాబు, సిద్దెంకి రాయమల్లు, బుర్ర తిరుపతి, బరిగెల సదానందం, కొమ్ము కొమురయ్య, గీట్ల తిరుపతి, పేరాల తిరుపతిరావ్, కయ్యం సారంగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వేడుకలను మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈరోజు భారత ప్రధాని, శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు శ్రీ గోపిడి శ్రీనివాస్ రెడ్డిగారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరము మాట్లాడుతూ మోడీ గారి పరిపాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చిట్టచివరి వర్గాల కోసం, యువత కోసం, గ్రామీణ సడక్ యోజనతో ప్రతి గ్రామానికి రోడ్లు, అలాగే దేశ ప్రజల మనసు గెలిచి దేశభక్తితో పాలన అందించిన మహనీయులు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, మండలం ప్రధానకార్యదర్శి గడ్డం నర్సిరెడ్డి, బిజెపి మహిళా మండల అధ్యక్షులు శాంతక్క మరియు మల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కెరిరాజ్ కుమార్, బూత్ అధ్యక్షులు ఇల్లెందుల మనోజ్, ఎర్ర రాజు, మోరపు జలపతి, గంగరాజాం, జలపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన ప్రజాపాలన వేడుకలు

మెట్పల్లి అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ ఏ.శ్రీదేవసేన (సీసీఈ) ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ కళాశాల ఆవరణలో జాతీయ జెండాను ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటయ్య ఎగురవేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ, రాచరిక వ్యవస్థను నిర్మూలించడానికి అప్పటి భారత దేశ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో హోం మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సంస్థానాల విలీనంలో భాగంగా సైనిక చర్యను చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసి, తెలంగాణ ప్రజా పాలన ఏర్పాటు కోసం అసువులు బాసిన అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారు పేర్కొన్నారు. ఈ వేడుకలలో కళాశాల బోధన సిబ్బంది దేవన్న, రాజేందర్, మనోజ్ కుమార్, గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్యలతో పాటు బోధనేతర సిబ్బంది లక్ష్మి నారాయణ, బాబు శ్రీనివాస్, లింగంలతో పాటు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జై తెలంగాణ – జై జై తెలంగాణ – తెలంగాణ రాష్ట్ర అమర వీరులకు జోహార్లు జోహార్లు అంటూ నినాదాలు చేశారు.

## గణేష్ మహరాజ్‌కి జై....

### జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పటిష్ట పోలీస్ బందోబస్తు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాలలో గణపతుల నిమజ్జనం భక్తుల ఆటపాటలు, వివిధ వేషా ధారణలతో జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అనే నినాదాలతో కోలాహలంగా జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన పిదప ఉత్తర పూజ గావించిన అనంతరం ఆనందోత్సవాల మధ్య అందంగా అలంకరించిన వాహనాల్లో గణపతులను పెట్టి నిర్వాహకులు నిమజ్జనం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రెండు రోజులు నిమజ్జనం చేస్తుండగా సోమవారం, మంగళవారం గణేష్ నిమజ్జనం చేశారు. జగిత్యాల గణనాథులను చింతకుంట చెరువులో నిమజ్జనం చేయగా మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది క్రేన్లను ఏర్పాటు చేయడమే కాకుండా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఎన్ని రకాల ఏర్పాట్లు చేయగా గణపతి నిమజ్జనం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ నేతృత్వంలో జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ పర్యవేక్షణలో జగిత్యాల పట్టణ జగిత్యాల రూరల్ ధర్మపురి, మల్యాల సిఐలు వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రాంనర్సింహారెడ్డి, నీలం రవిలు, ఆర్ఐ ఎస్సైలు ఆర్ఎస్సైలు, జిల్లా గార్డు పోలీసులు టవర్ సర్కిల్ కొత్త బస్టాండ్ చౌరస్తా, ఆర్డీవో చౌరస్తా, చింతకుంట చెరువు థిన్‌కణి చౌరస్తా, పాత బస్టాండ్ అన్నపూర్ణచౌరస్తా తదితర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు చేపట్టగా గణపతుల శోభాయాత్ర బుధవారం ఉదయం వరకు కొనసాగగా ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌లు, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, కౌన్సిలర్లు కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు టవర్ సర్కిల్ వద్ద శోభాయాత్ర వినాయకులకు కొబ్బరికాయలు కొట్టి నిర్వాహకులకు మెమోంటోలు అందించారు. దేవిశ్రీ గార్డెన్, బట్టివాడ, పోచమ్మవాడ, కృష్ణానగర్, బైపాస్ రోడ్డు, విద్యానగర్, మైసమ్మగడ్డ, వాణీనగర్, మోచి బజార్, జమ్మిగద్దె, మార్కాండేయ గుడి, టవర్ సర్కిల్, పురానిపేట్, భాగ్యనగర్, గోవింద్‌పల్లి, బీరయ్యగుడి, కొత్తవాడ, తదితర ర ప్రాంతాల్లోని గణపతులను అందంగా అలంకరించిన వాహనాల్లో వినాయకులను కుర్చోబెట్టి జై గణేశా అంటూ పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి చింతకుంట చెరువులో నిమజ్జనం చేశారు. ఆయా నిర్వాహకులు నాయి బ్రాహ్మణ సంఘ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్, కాసవేన ప్రవీణ్, కడకుంట్ల జగదీశ్వర్, జలేందర్, చిట్ల అంజన్న, రాజశేఖర్, చిట్ల అశోక్, రియల్ ఎస్టేట్ జిల్లా యూనియన్ అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పూయూరి నవీన్, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, నారాయణ, పెండెం గంగారాం, బోయినిపల్లి రమేష్, రచమల్ల శ్రీనివాస్, మర్రిపెల్లి సాగర్, బండి గంగారాం, పెండెం గంగాధర్, సింగం మహేష్, బింగి గంగాధర్, తునికి రమణ, గాండ్ల మహేష్, శేఖర్, మఠం శివకుమార్, పాలడుగు మారుతి, రెడ్డి, దస్త్రీట్ బాయిస్ యూత్ సభ్యులు కిట్టురెడ్డి తదితరులు పాల్గొన్నారు. గంగమ్మ ఒడికి చేరిన గణపతులను చివరిసారిగా కొలుస్తూ అందరిని చల్లంగా చూడాలని మళ్లొచ్చే ఏడాదికి అత్యంత భక్తిశ్రద్దలతో కొలుచుకుంటామని వినాయక సెలవికా అంటూ భక్తులు వేడుకుంటూ సాగనంపారు.

## సిఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోటోలకు పాలభిషేకం

మెట్పల్లి అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :

శాస్త్రి చౌరస్తా వద్ద ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గల్ఫ్ బోర్డు ఎన్నారై పాలసీ తీసుకువచ్చిన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఉమ్మడి జిల్లా మంత్రులు జిల్లా విప్పు ఎమ్మెల్యేల జువ్వాడి నర్సింగరావు కృష్ణారావుల ఫ్లెక్సి ఫోటోలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రజా పాలన పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రామప్రసాద్, కౌన్సిలర్ రాజయ్య, మాజీ వైస్ చైర్మన్ కో ఆప్షన్ మార్గం గంగాధర్ పూదారి నర్సాగౌడ్, పొట్ట రాజేశ్వర్, రమేష్, ముఖీమ్, జాకీర్, రాజగోపాల్, షేక్ మహ్మద్, శంకర్ చరణ్ సింగ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వ అండ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు అండగా ఉండి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా గల్ఫ్ కార్మికుల సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికులు బయటి దేశంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పార్టీ మేనిఫెస్టోలో రూపకల్పన చేసే సమయంలో సూచన చేయడం జరిగిందని, గల్ఫ్ కార్మికుల సమస్యలపైన సిఎం రేవంత్‌రెడ్డితో మేము కూలంకుషంగా చర్చించడం జరిగిందని సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా కాంగ్రెస్ పక్షాన దన్యవాదాలు తెలుపుతున్నామని, రేషన్‌కార్డుల జారీని త్వరలోనే చేపడుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, మాజీ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, గాజంగి నందయ్య, కల్లపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, గాదెంగి నందయ్య, కొత్త మోహన్, అనుమల జయశ్రీ, పిప్పరి అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంతో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశానికి వర్తకం కోసం వచ్చిన ఆంగ్లేయుల నుండి దేశానికి 1947 లో స్వాతంత్ర్యం వస్తే రజాకార్ల పాలనలో ఉన్నటువంటి తెలంగాణ, మహారాష్ట్రలోని కొంత భాగం, కర్ణాటకలోని కొంత భాగంకు స్వాతంత్ర్యం రాలేదని పేర్కొన్నారు. కానీ ఉక్కు మనిషి, దేశ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకొని సంస్థానాలను అన్నింటిని ఏకం చేసి తెలంగాణ ప్రజలను రజాకార్ల పాలన నుండి సెప్టెంబర్ 17, 1948 విమోచనం కలిగించిన రోజు అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, సమ్మిరెడ్డి, నరేష్, పెద్ది మల్లారెడ్డి, రవీందర్, తిరుపతి రెడ్డి, కుమారస్వామి, వీరస్వామి, మండల నాయకుడు ఉడుత కుమార్, బూత్ అధ్యక్షులు సంతోష్, అశోక్, అనిల్, యువ నాయకులు శంకర్, నవీన్, హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని సబ్ జైలులో బిజెపి నాయకులు మొక్క నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్క నాటాలని అన్నారు. మోదీ మరిన్ని జన్మదినాలు జరుపుకోని దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలని అన్నారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకోని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హుజురాబాద్ పట్టణంలోని బూత్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సీనియర్ నాయకులు కేసరి శేషయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, మంచికట్ల సదానందం, తూముల శ్రీనివాస్, మంచికట్ల సదానందం, సుధాకర్ రావు, కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు తిప్పబత్తిని రాజు, నరాల రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పోతుల సంజీవ్, దళిత మోర్చా అధ్యక్షులు బొరగాల సారయ్య, బూత్ అధ్యక్షులు దేవేంద్ర, సమ్మయ్య, కొండల్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీణవంక లో ప్రజా పాలన దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వీణవంక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపతి, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ సయ్యద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శ్రీధర్ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర, దేశ పురోగతిలో విద్యార్థుల పాత్ర క్రియాశీలకమైనదని, కావున ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా పనిచేసి రాష్ట్రం, దేశం పురోగతిలో పాలుపంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ కి సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల గీత కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పొన్నం శ్రీనివాస్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైనా సందర్భంగా గౌడ సంఘానికి చెందిన పలువురు గీత కార్మికులతో పాటు పలువురు యువకులు స్థానిక వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పచ్చిభట్ల గంగన్న, కాశికంటి స్వామి, రాకేష్, సాయిలు, గోనపల్లి మహేష్, సురేష్, ప్రమోద్, శ్రీనివాస్, మల్లేశం, అజయ్, దీపక్ పాల్గొన్నారు.

## మల్యాలలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో సెప్టెంబర్ 17న మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వలు ప్రభుత్వ శాఖలలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విముక్తి కోసం పాటుపడిన అమరుల పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు. అంతేకాకుండా ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించి రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ పాలనకు సహకరించి విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. మండల పరిషత్ లో ఎంపిడివో స్వాతి, కొండగట్టు అంజన్న ఆలయంలో రామకృష్ణా రావు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ మునీందర్, గ్రామపంచాయితీలో ఈవో శ్రీకాంత్ తో పాటు వలు ప్రభుత్వ శాఖల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

## స్మశాన వాటికలో దాతల విరాళంతో గద్దెల నిర్మాణం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాలలోని స్మశాన వాటికలో కూర్చునేందుకు వీలుగా దాతలు ముందుకు వచ్చి గద్దెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మల్యాలకు చెందిన కొక్కుల రాజేశ్వరి నారాయణ జ్ఞాపకార్థం కొక్కుల రాజు అనే యువకుడు గద్దెల నిర్మాణం చేపట్టాడు. అదే విధంగా బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ తన తల్లిదండ్రుల స్మారకార్థం గదుల పక్కన నిర్మాణం పనులు చేపట్టారు. స్మశాన వాటికకు వచ్చే వారికి కనీసం విశ్రాంతి తీసుకునేందుకు కూర్చునే వసతి లేనందున ఇక్కడ మరిన్ని గద్దెల నిర్మాణానికి స్థలం ఉన్నందున ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నిర్మాణం చేపట్టాలని కొక్కుల రాజు కోరారు.

## న్నారై పాలసీ జీవో విడుదలపై హర్షం వ్యక్తం చేసిన గల్ఫ్ కార్మికుడు

భీమారం,ప్రభాతవార్త :

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం జీవో విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గల్ఫ్ కార్మికుల తరపున సౌదీ అరేబియా నుండి సోషల్ మీడియా ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన భీమారం మండలం లింగంపేట గల్ఫ్ కార్మికుడు పలక ఆనందం.తెలంగాణ రాష్ట్ర సాధనలో గల్ఫ్ దేశాలలో ఉన్న కార్మికులది.గల్ఫ్ కుటుంబాలది ముఖ్యమైన పాత్ర అని,తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న పది సంవత్సరాల తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.సిఎం రేవంత్‌రెడ్డికి,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డికి కార్మికుల తరపున దన్యవాదాలు తెలిపిన పలక ఆనందం.

====

## ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

విశ్వబ్రాహ్మణులు అత్యంత భక్తితో జరుపుకునే విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ కోటగిరి ప్రవీణ్ కుమార్ శర్మ స్వామివారి పతాకవిష్కరణ చేశారు. శాస్త్రోతంగా హోమం నిర్వహించారు. దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విశ్వకర్మలచే బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద విశ్వకర్మ స్వామి వారి పటకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమస్త సృష్టికి మూలమైన విశ్వకర్మ అని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింగిల్ డోనర్ మెషిన్, డయాలసిస్ సెంటర్లు ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

వరంగల్ నగరంలోని ఎంజిఎం ఆస్పత్రిలో 41 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సింగిల్ డోనర్ మెషిన్‌ను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఆస్పత్రిలో అవుట్ పేషంట్, ఆరోగ్యశ్రీ వార్డు, క్యాజువాలిటీ విభాగాలను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందిస్తున్న వైద్యం పట్ల ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చశారు. వంటశాలను సందర్శించి రోగుల కోసం తయారు చేస్తున్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఎస్‌డిపి మెషిన్ ఏర్పాటు వల్ల ప్రాణాంతకమైన డెంగ్యూ వ్యాధి వల్ల రక్తంలో ప్లెటిలెట్ చికిత్స కోసం సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ సేకరించేందుకు ప్రయివేట్ ఆస్పత్రిలో 12 వేల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని, కాని ఎంజిఎంలో ఉచితంగా ఈ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలో గల పిఎంఎస్ఎస్‌వై ఆస్పత్రిలో 14 పడకలకు అప్‌గ్రేడ్ చేసి పిఎంఎస్ఎస్‌వైలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్లు మంత్రులు పొంగులేటి, కొండా సురేఖలు ప్రారంభించారు. అదనంగా 10 డయాలసిస్ పడకల యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగ ఆ కాకతీయ మెడికల్ కళాశాలలో 3 కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే అంతర్గత రోడ్ల పనులను మంత్రులు ప్రారంభించారు. ఈసందర్భంగా పిడియాట్రిక్ సర్జరీ విభాగంలో పిల్లలకు అందుతున్న వైద్యంపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపి కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, కలెక్టర్ సత్యశారద, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్ మేముల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, ఎంజిఎం సూపరిటెండెంట్ మురళీ, ఆర్ఎంఓ మురళీ, శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన మంత్రి కొండా సురేఖ

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

వరంగల్ మహానగరంలో నిర్వహించిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 28వ డివిజన్‌లో విశ్వకర్మ వీధిలో విశ్వకర్మ స్వర్ణకార వసతి భవనంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాయజ్ఞంలో పాల్గొన్నారు. రామన్నపేటలో విశ్వకర్మ కార్పెంటెర్స్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మద్విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్నారు. మంత్రికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఆత్మ జానాన్ని ప్రసాదించే అభీష్టాలను నెరవేర్చే యజ్ఞాలు అత్యంత పవిత్రమైనవన్నారు. ఈ కార్యక్రంలో మాజీ అధ్యక్షులు చిట్టిమల్ల రమేష్, కమిటీ సభ్యులు, స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ పిన్నవారి వీధిలో గణేష్ నవరాత్రి సందర్భంగా అయోధ్యరామ మందిరం భారీ సెట్టింగ్‌లో ప్రతిష్టించిన బాల రాముని విగ్రహం వద్ద మండగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ గండె కల్పన నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రామిని సుమన్, బిజెపి సీనియర్ నాయకులు బాకం హరిశంకర్, నోముల రతన్, రాజేష్, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు అండగా ఉంటాం

మంగపేట సెప్టెంబర్17, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని ఎస్‌సీ కాలనీకి చెందిన విలేకరి వంకాయల వెంకటేష్ భార్య సుజాత గత 10రోజుల క్రితం డెంగ్యూ, మలేరియా సంబందిత అనారోగ్యంతో మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమా సురేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ వీరయ్య ఆధ్వర్యంలో విలేకరులు ఇచ్చిన రూపాయలు 10వేల 5వందలు మంగళవారం అతని కుటుంబాన్ని పరామర్శించి డబ్బులు అందించారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వెంకటేష్ కుటుంబం చాలా పేద వారు కావడం అతనికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు అనారోగ్యంతో బాదపడుతున్నాడని అతనికి ప్రతి నెల రక్తాన్ని ఎక్కించాల్సి వస్తుందని ఈవిషయం తెలుసుకుని మంగపేట విలేకరులు ముందుకు వచ్చి వారికి తోచినంత సహాయం చేయడం వర్షించ దగ్గ విషయమని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల జర్నలిస్టుల్లో భరోసా పేరుగుతుందని అన్నారు. ఇక నుండి మంగపేట మండలంలోని విలేకరులు ఏదైనా సమస్యల్లో ఉంటే మంగపేట విలేకరులు సహాయం చేయడంలో ముందుంటారని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు వడ్లకొండ శ్రీనివాస్, అక్కిపెల్లి నరేష్, అక్కిపెల్లి రాజేష్, పల్లాపు రమేష్, కేవీ చారి, పొలసాని శ్రీనివాసరెడ్డి, తాళ్ళూరి మధుకర్, పూసల చందు, వెలిగేటి వెంకటేశ్వర్లు, నూతి వెంకటేశ్వర్లు, యాసం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ కిరణ్ ఖరే**

"ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఎంతోమంది త్యాగాలతోనే హైదరాబాద్ నిజాం సంసనతానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్‌లో విలీనమైందని, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు స్వాతంత్రం సిద్ధించిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సెప్టెంబర్ 17తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..హైదరాబాద్ రాష్ట్రం 1948సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్‌నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేటితో 77సంవత్సరములు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మరణీయమని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పీ ఏ.సంపత్ రావు, డిపిఒ ఏఓ వసీం ఫర్హాన, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు, పోలీసు, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడీఏలో 29 శాఖలో రిజర్వేషన్ కోసం చట్టం చేయాలి.

ఏటూరునాగారం ఐటీడీఏ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన 17.09.2024 సందర్బంగా తుడుందెబ్బ అనుబంధ సంఘాలు, విద్యార్థి సంఘం మహిళా సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట సమస్యలు పరిష్కారం చేయాలని నిరసన చేయడం జరిగింది 11 సంవత్సరాల నుండి ఐటీడీఏలో వివిధ శాఖలలో సమస్యలు ఉన్నాయని గళమెత్తారు. ఎన్నో ఏళ్లుగా పేరుకొని పోయిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, డిమాండ్ చేశారు. స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. సిఆర్‌టీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉపాధ్యాయులు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని, ఐటీడీఏలో 29 శాఖలో రిజర్వేషన్ స్థానిక ఆదివాసీ ప్రజలను కల్పించే ప్రత్యేక చట్టం చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఐటీడీఏలో 29 శాఖలను బలోపేతం చేయాలని వినతి పత్రం ఎటిడిఒ దేశిరంకి అందజేశారు. ఈ సమస్యలు పరిష్కారం జరగకపోతే సెప్టెంబర్ 30న ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తాము తెలియజేశారు. ఈ నిరసతన కార్యక్రమంలో తుడుందెబ్బ, ఆదివాసి విద్యార్థి సంఘం, ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్, ఆదివాసి ఉద్యోగుల సంఘాల నాయకులు, పోదెం బాబు, కోరుగట్ల లక్ష్మణ్‌రావు, కొర్నిబెల్లి గణేష్, శ్రీధర్, శ్రీకాంత్, కొమరం రవి, లక్ష్మణ్ చర్ప రవి, అర్జున్ సాయిబాబు, నగేష్ సంతోష్ కుమార్‌తో పాటు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.